తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం | సూర్యపేట | యాద్రాద్రి భువనగిరి
శుక్రవారం 31 జూలై 2026 | పేజీలు : 8
Follow :



### భద్రాచలం వద్ద 29 అడుగులకు చేరిన గోదావరి..
## తగ్గుముఖం పట్టిన వరద ప్రవాహం

**భద్రాచలం జూలై 30 (జనంసాక్షి)**
భద్రాచలం వద్ద గోదావరి గురువారం సాయంత్రం కు వరకు 29 అడుగులకు చేరి తిరిగి మళ్లీ తగ్గుముఖం పట్టింది. బుధవారం రాత్రి 16.30 అడుగులున్న గోదావరి గురువారం ఉదయం 6 గంటలకు 25.40 అడుగులకు చేరుకుంది. 9 గంటలకు 27.40, 11 గంటలకు 28.30 అడుగులకు, మధ్యాహ్నం 12 గంటలకు 29 అడుగులకు చేరుకొని నిలకడగా సాయంత్రం 4 గంటల వరకు నిలకడగా ఉంది. అనంతరరం 28.50 అడుగులకు తగ్గింది. ఎగువ ప్రాంతాల్లో వర్షాలు అధికంగా కురుస్తున్నందన అర్ధరాత్రి దాటిన తరవాత గోదావరి మళ్లీ నెమ్మదిగే పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. అదేవిధంగా దుమ్ముగూడెం హెడ్ లాకుల వద్ద 13.5 అడుగుల వద్ద నీటి ప్రవాహం ఉంది.



గ్రామపంచాయతి భవనాన్ని ప్రారంభిస్తున్న మంత్రి
ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుకు గృహోపకరణాల కిట్ అందేజేత
అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి, కలెక్టర్, ఎమ్మెల్యే
ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారుతో కలిసి గృహప్రవేశం చేస్తున్న మంత్రి

## అన్నపురెడ్డిపల్లిలో రూ.2.77 కోట్ల అభివృద్ధి పనులకు మంత్రి పొంగులేటి శ్రీకారంభద్రాద్రి

**కొత్తగూడెం, జూలై 31 (జనం సాక్షి):** రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నపురెడ్డిపల్లి మండలంలో రూ.2.77 కోట్లకు పైగా అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభో త్సవాలు నిర్వహించారు. గుంపెన, నరసాపురం, భీమునిగూడెం, కోం డాయిగూడెం, పెద్దిరెడ్డిగూడెం గ్రామాల్లో సీసీ రోడ్లు, కల్వర్టులు, గ్రామపంచాయతీ భవనం నిర్మాణ పనులను ప్రారంభించారు. అనం తరం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల గృహప్రవేశ కార్యక్రమాల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా సంక్షేమం, గ్రామీణ అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు. అభివృద్ధి పనులను నాణ్యతతో, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సీతారామ ప్రాజెక్టు భూనిర్వాసితుల సమస్యలను వారం రోజుల్లో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్య క్రమంలో ఎమ్మెల్యే జారే ఆదినా రాయణ, జిల్లా కలెక్టర్ అంకిత్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు, గ్రామీణ రహదారులు, గ్రామపంచాయతీ భవనాలు, తాగునీటి సౌకర్యాలు, డ్రైనేజీ వ్యవస్థల అభివృద్ధి పనులను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. భారీ వర్షాల నేపథ్యంలో లోతట్టు ప్రాంతాలు, వాగులు, వంకలు, రహదారులు, కల్వర్టుల పరిస్థితిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ అవసరమైన ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించామని చెప్పారు.
జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ, జిల్లాలో వర్షాకాల పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా నిర్ణీత గడువులో పూర్తి చేసి ప్రజలకు త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు.
ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తూ ప్రభుత్వ సేవలను సమర్థవంతంగా అందించేందుకు జిల్లా యంత్రాంగం కట్టుబడి పనిచేస్తోందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, కొత్తగూడెం ఆర్డీఓ మధు,హౌసింగ్ పీడీ, పంచాయతీ అధికారి అనూష, అన్నపురెడ్డిపల్లి తాసిల్దార్, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## టేకులపల్లిలో ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య

### అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశం

**టేకులపల్లి, జూలై 30 (జనం సాక్షి):**
టేకులపల్లి మండలంలోని పలు గ్రామపంచాయతీలలో జరుగుతున్న ఓటరు జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య గురువారం పరిశీలించారు. ఆయనతో పాటు ఇల్లందు నియోజకవర్గ ఇన్‌చార్జి, గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు బోడు, రామచంద్రునిపేట, కొప్పురాయి, ఎర్రాయిగూడెం గ్రామపంచాయతీల్లో పర్యటించి కార్యక్రమ పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా కొత్త ఓటర్ల నమోదు, పేర్ల సవరణలు, చేర్పులు, తొలగింపులపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు లక్కినేని శ్యామ్, మార్కెట్ కమిటీ చైర్మన్ రాంబాబు, జిల్లా కాంగ్రెస్ నాయకుడు కోరం సురేందర్, ఆత్మ కమిటీ చైర్మన్ మంగీలాల్, సర్పంచులు వాసం సువర్ణ, చింత కళ్యాణ్, పోదేం స్వరూప, ఊకె రమేష్, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, బీఎల్ఓలు, బీఎల్ఏలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## పలచబడుతున్న మానవ సంబంధాలు

### హోదా, డబ్బు, అహం కంచెలు
### ఆప్యాయతలు అంతరించే ప్రమాదం

వార్తా లోపలి పేజీలో





## చిలుకూరు పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన ఎస్పి – కె.నరసింహం

**చిలుకూరు,జూలై 30 (జనంసాక్షి):**
వార్షిక తనిఖీలలో భాగంగా చిలుకూరు పోలీస్ స్టేషన్ ను గురువారం జిల్లా ఎస్పీ నరసింహ తనిఖీ చేశారు. ఈ సంధర్భంగా పోలీస్ స్టేషన్ సిబ్బంది ఎస్పీ కి గౌరవ వందనంతో స్వాగతం పలికారు. అనంతరం స్టేషన్ అవరణలో సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు. సిబ్బంది యూనిఫామ్, క్రమశిక్షణ, పోలీస్ పరికరాలను పరిశీలించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది సంక్షేమానికి ఎల్లప్పుడు కృషి చేస్తామని అన్నారు. నిలిచిన నూతన పోలీస్ స్టేషన్ భవన నిర్మాణాన్ని పరిశీలించి ఉన్నతాధికారుల సూచనల మేరకు త్వరలో పూర్తి చేస్తామని అన్నారు. స్టేషన్ రికార్డులను పరిశీలించి, నేరాల వివరాలపై ఆరా తీశారు. పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని, షీ టీమ్స్ పై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. గ్రామంలో సిసి టీవీ కెమెరాల పనితీరును పరిశీలించి వాటిని అందుబాటులోకి తీసుకరావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కోదాడ డి.ఎస్.పి శ్రీనివాస్ రెడ్డి, ఎస్సై నవీన్ కుమార్, స్థానిక ఎస్ఐ మోహన్ బాబు, ఏఎస్ఐ వెంకటేశ్వరరావు, సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వాన్ని చాటుకున్న మంత్రి

### కుటుంబ సభ్యుల హర్షం
### బొమ్మ కంటి సత్యనారాయణకు రూ.10 వేల ఆర్థిక సాయం

**అన్నపురెడ్డిపల్లి, జూలై 30 (జనంసాక్షి):** బొమ్మ కంటి సత్యనారాయణకు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార, ప్రజాసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి రూ.10 వేల ఆర్థిక సాయం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు.



వ్యక్తిగత అవసరాన్ని గుర్తించిన మంత్రి, బాధితుడికి వెంటనే ఆర్థిక సహాయం అందజేయాలని ఆదేశించడంతో రూ.10 వేల సాయం అందింది. ఈ సందర్భంగా బొమ్మ కంటి సత్యనారాయణ, ఆయన కుటుంబ సభ్యులు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ప్రజల సమస్యలను తెలుసుకుని తక్షణమే స్పందిస్తూ అవసరమైన వారికి అండగా నిలవడం మంత్రి పొంగులేటి ప్రత్యేకత అని స్థానికులు పేర్కొన్నారు. ఆర్థిక సాయం అందడంతో తమకు ఎంతో ఊరట లభించిందని కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.

జనంసాక్షి

# అర్హుల ఓటు హక్కు కోల్పోకుండా చూడాల్సిన బాధ్యత కాంగ్రెస్‌దే: ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్

- నాగార్జునసాగర్ నియోజకవర్గంలో ఓటరు జాబితా ప్రత్యేక సవరణపై సమీక్ష
- ప్రతి అర్హుడి పేరు జాబితాలో ఉండేలా అప్రమత్తంగా పనిచేయాలని పిలుపు



**హాలియా, జూలై 30 (జనం సాక్షి):** అర్హులైన ఒక్క ఓటరు కూడా తన ఓటు హక్కును కోల్పోకుండా చూడాల్సిన బాధ్యత కాంగ్రెస్ పార్టీపై ఉందని నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గ ఎస్ఐఆర్ (ఓటరు జాబితా ప్రత్యేక సవరణ) కోఆర్డినేటర్, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ అన్నారు. గురువారం హాలియా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో ఎస్ఐఆర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పున్న కైలాష్ నేత, నియోజకవర్గ ముఖ్య నాయకులు, బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్ఏలు), బూత్ లెవల్ అధికారులు (బీఎల్ఓలు), బూత్ కోఆర్డినేటర్లు, మండల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు. బూత్‌ల వారీగా ఎస్ఐఆర్ పురోగతిపై సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ మాట్లాడుతూ, నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని 306 బూత్‌లలో ప్రతి అర్హుడైన ఓటరు పేరు ఓటరు జాబితాలో ఉండేలా వేగంగా, సమర్థవంతంగా నమోదు ప్రక్రియ పూర్తి చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కృషి చేసిన బీఎల్ఏలు, బీఎల్ఓలు, పార్టీ నాయకులు, కోఆర్డినేటర్లు, కార్యకర్తలను ప్రత్యేకంగా అభినందించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో ఎక్కడైనా అర్హులైన ఓటర్లు మిగిలి ఉంటే వెంటనే గుర్తించి నమోదు పూర్తి చేయాలని సూచించారు. ఒక్క ఓటరు కూడా తన రాజ్యాంగబద్ధమైన ఓటు హక్కును కోల్పోకుండా అన్ని స్థాయిల నాయకులు అప్రమత్తంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పున్న కైలాష్ నేత మాట్లాడుతూ, నాగార్జునసాగర్ నియోజకవర్గం ఎస్ఐఆర్ పనుల్లో ముందంజలో ఉందన్నారు. ఈ కార్యక్రమాన్ని సమర్థంగా నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డిని అభినందిస్తూ, కార్యకర్తలు మరింత వేగంగా పని చేయాలని కోరారు. ఈ సమావేశంలో అనుముల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రావుల శ్రీనివాస్, నిడమనూరు మార్కెట్ కమిటీ చైర్మన్ ఆంకితి సత్యం, రాజా రమేష్ యాదవ్, వెంపటి శ్రీనివాస్‌తో పాటు వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉచిత అల్పాహార పథకంపై కాంగ్రెస్ తీరును తప్పుబట్టిన బీఆర్ఎస్

**మధిర, జూలై 30 (జనం సాక్షి):** ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత అల్పాహార పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చినట్లు ప్రచారం చేసుకోవడం సరికాదని బీఆర్ఎస్ నాయకులు విమర్శించారు. ఈ పథకానికి బీజం కేసీఆర్ ప్రభుత్వ హయాంలోనే పడిందని, ఎన్నికల కోడ్ కారణంగా అమలు ఆలస్యమైందని పేర్కొన్నారు. సేవా సంస్థలు, కార్పొరేట్ సంస్థల సహకారాన్ని కూడా కాంగ్రెస్ తన ఘనతగా ప్రచారం చేసుకోవడం తగదన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలను పార్టీ ప్రచార వేదికలుగా మార్చకుండా ప్రజాసేవపై దృష్టి పెట్టాలని బీఆర్ఎస్ నాయకులు కోరారు.



## ఓబీసీ 11వ జాతీయ మహాసభ పోస్టర్ ఆవిష్కరణ



**సూర్యాపేట (జనంసాక్షి):** జిల్లా కేంద్రంలోని మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద గురువారం బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఆగస్టు 7న బెంగళూరులో జరిగే ఓబిసి 11వ మహాసభ వాల్ పోస్టర్ ను బీసీ సంక్షేమ సంఘం జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. అనంతరం బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు చలమల్ల నర్సింహ మాట్లాడుతూ ఈ సభలో దేశంలోని అన్ని రాష్ట్రాల నుండి బీసీ ప్రజాప్రతినిధులు, సీఎంలు,ఎంపీలు, ఎమ్మెల్యేలు రాజకీయ పార్టీలకు అతీతంగా అన్ని పార్టీల బీసీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొంటారని తెలిపారు. జనాభాలో 50 శాతం ఉన్న బీసీలకు చట్టసభలలో రాజకీయ రిజర్వేషన్లు 50 శాతం కల్పించాలని, పార్లమెంటులో బీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటుకు బిల్లు పెట్టాలని,కేంద్రం చట్టసభలలో మహిళలకు ఇచ్చే 33శాతం రిజర్వేషన్లలో బీసీ మహిళలకు కూడా 50శాతం రిజర్వేషన్ కల్పించాలని తదితర అంశాలను తీర్మానించి చర్చించడం జరుగుతుందన్నారు. బీసీలంతా ఏకమై మేమెంతో మాకంతా అనే డిమాండ్ తో ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఐక్యతతో పోరాటాలు చేసి బీసీలకు రావాల్సిన వాటాను, హక్కులను, సంక్షేమాన్ని సాధించుకోవాలని కోరారు. బీసీలంతా పెద్ద ఎత్తున ఈ మహాసభకు తరలి వచ్చి ఐక్యతను చాటి సభను విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం రాష్ట్ర నాయకులు బూర మల్సూర్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి భూపతి నారాయణ గౌడ్, విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు నిద్ర సంపత్ నాయుడు, తండు అంజయ్య గౌడ్,కందాల భాస్కర్, కోడి లింగ యాదవ్ , ఏలే సత్యనారాయణ, ఎలుగూరి రామ్మూర్తి గౌడ్, పున్న వెంకన్న, బైరు విజయ్ కృష్ణ, బడుగు లక్ష్మీనారాయణ, భీమనపల్లి వెంకటేశ్వర్లు, కోడిదల రాంబాబు, బంటు నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

# దోపిడీ ఉన్నంతకాలం కమ్యూనిస్టుల పోరాటాలు ఉంటాయి

### సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్ రెడ్డి



**సంస్థాన్ నారాయణపురం. జులై 30. ( జనం సాక్షి):** సమాజంలో పేదలు, కార్మికులు మరియు రైతులపై దోపిడీ, అసమానతలు కొనసాగుతున్నంత కాలం కమ్యూనిస్టుల పోరాటాలు ఎప్పటికీ నిరంతరం కొనసాగుతూనే ఉంటాయని సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకటరెడ్డి అన్నారు. గురువారం సంస్థాన్ నారాయణపురం మండలంలోని చిల్లాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన సిపిఐ సీనియర్ నాయకులు మేకల రాములు సంస్మరణ సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఇది కమ్యూనిజం యొక్క మూల సిద్ధాంతం మరియు కార్మిక వర్గ విముక్తి కోసం జరిగే చారిత్రక అవసరమన్నారు. చరిత్రలో ఎన్నో రైతాంగ పోరాటాలు, కార్మిక ఉద్యమాలు, పీడిత ప్రజల హక్కుల కోసం కమ్యూనిస్టు పార్టీల ఆధ్వర్యంలో జరిగాయని, వాటిని ఆదర్శంగా తీసుకుని ప్రజా ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. నేటి సమాజంలో ఆర్థిక అసమానతలు మరియు అన్యాయాలు ఉన్నంత వరకు ఈ సైద్ధాంతిక పోరాటాలు కొనసాగుతూనే ఉంటాయన్నారు. దేశంలో కమ్యూనిస్టుల ఆవశ్యకత ఎన్నడు లేనివిధంగా ఈనాడు దాపురించిందన్నారు. ఉద్యోగ భద్రత లేదు ఔట్సోర్సింగ్ కాంట్రాక్టుల పేరుతో అతి తక్కువ వేతనాలతో శ్రమను దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. భావాలని, ప్రశ్నించే వారిని అణచి వేస్తున్నారని, పైగా రాజ్యాంగాన్ని కాలరాస్తున్నారని అన్నారు. కవులు, కళాకారులను మతోన్మాద అరాచక శక్తులు దాడి చేస్తున్నాయని అన్నారు. బిజెపి ప్రభుత్వం సోషల్ మీడియాని ఒక ఆయుధం గా మలుచుకొని ద్రోహపూరిత విషజ్వాలలను విర జిమ్ముతుందన్నారు. ప్రపంచంలో బలమైన శక్తి కమ్యూనిజం అన్నారు. కమ్యూనిజం ఇంకెక్కడిది ఉన్నది అనేవారికి జవాబు, ప్రపంచ జనాభా 600 కోట్లలో మూడో వంతు అనగా 108 కోట్ల జనాభా కలిగిన దేశాలలో కమ్యూనిస్టులు అధికారులు ఉన్నారని గుర్తు చేశారు. పార్టీ అభ్యున్నతి కోసం నిరంతరం పాటుపడేవారన్నారు. ఆయన పోరాట స్పూర్తితో కమ్యూనిస్ట్ కార్యకర్తలు ముందుకెళ్లాలని అన్నారు. ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, సీపీఐ జిల్లా కార్యదర్శి యానాలా దామోదర్ రెడ్డి సమక్షంలో వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు సిపిఐ లో చేరారు. కార్యక్రమం లో సీపీఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి, ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు కురిమిద్దె శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చనగోని గాలయ్య, పల్లె శేఖర్ రెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్,సర్పంచ్ ముత్యాల ఆంజయ్య, చిలువేరు అంజయ్య,కలకొండ సంజీవ, ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు బి జగన్ , పాండు రంగారావు, ప్రవీణ్ ,పరమేష్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## పోలేనిగూడెం గ్రామంలో ఘనంగా 'జలసిరి' కార్యక్రమం



**చిలుకూరు,జూలై 30(జనంసాక్షి):** చిలుకూరు మండలం పోలేనిగూడెం గ్రామంలో జలసిరి కార్యక్రమాన్ని ఎంపిడిఓ ముక్కపాటి నరసింహారావు ప్రారంబించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వర్షపు నీటిని పొదుపు చేయడం, భూగర్భ జలమట్టాలను గణనీయంగా పెంచడమే లక్ష్యంగా తెలంగాణ జలసిరి కార్యక్రమాన్ని ప్రారంభించిందని అన్నారు. ప్రతి ఇంటికీ ఒక ఇంకుడు గుంత, ప్రతి పొలానికీ ఒక పంట కుంట (ఫార్మ్ పాండ్), ప్రతి ఊరికీ ఒక ఊట కుంట అనే నినాదంతో ఈ పథకం ముందుకు సాగుతోందన్నారు. భవనాలపై పడే వర్షపు నీటిని నిల్వ చేసే పద్ధతులను ప్రోత్సహించాలని, ఎల్‌నినో లేదా కరువు పరిస్థితులను అధిగమించడానికి గ్రామీణ ప్రాంతాల్లో నీటి సంరక్షణను ఒక ప్రజా ఉద్యమంగా మలచడమే దీని ముఖ్య ఉద్దేశమని తెలిపారు. గ్రామస్థులు కలిసి కట్టుగా పని చేస్తేనే గ్రామ అభివృద్ధి జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలేనిగూడెం గ్రామపంచాయతిలో గురువారం జలసిరి కార్యక్రమంలో భాగంగా పొలంలో నీటికుంట (ఫారం పాండ్)ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బాదే.లింగయ్య, కార్యదర్శి , ఈసి, ఫీల్డ్ అసిస్టెంట్, గ్రామ పెద్దలు, కూలీలు, తదితరులు పాల్గొన్నారు.

## జైల్ భరోను జయప్రదం చేయండి: సీపీఎం పిలుపు

**బూర్గంపహాడ్ జూలై 30 (జనంసాక్షి)**

ఆగస్టు 10న క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో సీఐటీయూ, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం తదితర ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించనున్న జైల్ భరో కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు ఎంబీ నర్సారెడ్డి పిలుపునిచ్చారు. బూర్గంపాడు మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు, దిగుమతి విధానాల కారణంగా దేశీయ వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలు లేక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని విమర్శించారు. అలాగే లేబర్ కోడ్‌లు, విత్తన చట్ట సవరణలను వ్యతిరేకిస్తూ ఆగస్టు 10న జరిగే జైల్ భరో కార్యక్రమంలో రైతులు, కార్మికులు, వ్యవసాయ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో పాపినేని సరోజన, ఎస్కే అబిద్, కనకం వెంకటేష్, గుంటక కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అల్లందేవిచెరువు గ్రామంలో సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

**సంస్థాన్ నారాయణపురం. జులై 30. (జనంసాక్షి ):** మునుగోడు నియోజకవర్గం లోని నారాయణపురం మండలం అల్లందేవి చెరువు గ్రామంలో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో మంజూరైన ఈ సహాయాన్ని కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా గోధుమగడ్డ యాదిరెడ్డి కి రూ.60,000 విలువైన సీఎం సహాయనిధి చెక్కును, అలాగే గోధుమగడ్డ కలమ్మ కి రూ.60,000 విలువైన చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ, పేదలు మరియు అవసరంలో ఉన్న ప్రజలకు సీఎం సహాయనిధి ఎంతో ఉపయోగపడుతోందని తెలిపారు. ఈ సహాయం అందించడంలో సహకరించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బాత్క శేఖర్ యాదవ్, మాజీ వార్డు సభ్యులు గోధుమగడ్డ శేఖర్ రెడ్డి, గుండు రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు దేవిరెడ్డి జంగారెడ్డి, సుర్వి జంగయ్య, బాత్క రమేష్, గ్రామ ప్రజలు గుండు లింగస్వామి, సుర్వి తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం గ్రామస్థుల సమక్షంలో విజయవంతంగా జరిగింది.





## కొత్తలూరులో ఘనంగా పౌర హక్కుల దినోత్సవం

### హక్కులపై అవగాహనతో పాటు మౌలిక వసతుల కల్పనే ధ్యేయం: మండల గిర్దావర్ హబీబ్

**పెద్దవూర జులై 30 (జనంసాక్షి)**

మండల పరిధిలోని కొత్తలూరు గ్రామంలో గురువారం పౌర హక్కుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ రాంబాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మండల గిర్దావర్ హబీబ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గిర్దావర్ హబీబ్ మాట్లాడుతూ... ఎస్సీ, ఎస్టీ వర్గాల హక్కుల పరిరక్షణకు, వారికి రాజ్యాంగం మరియు చట్టాలు కల్పించిన రక్షణలపై అవగాహన పెంచడానికి ప్రతినెలా 30వ తేదీన మండల పరిధిలోని ఏదో ఒక గ్రామంలోని ఎస్సీ కాలనీలో ఈ పౌర హక్కుల దినోత్సవ సదస్సును క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ చట్టం, గ్రామాల్లో ఎస్సీ కమ్యూనిటీకి లభించే సంక్షేమ ఫలాలు మరియు వారి హక్కుల గురించి ప్రజలకు స్పష్టమైన అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు.

అనంతరం ఎస్సీ కాలనీలోని మౌలిక వసతులపై అధికారులతో చర్చించారు. కాలనీలో విద్యుత్ సరఫరా, మంచినీటి సదుపాయం, సీసీ రోడ్ల పరిస్థితి ఎలా ఉందనే విషయాలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. ఎస్సీ వాడల్లో ఎలాంటి సమస్యలు లేకుండా వసతులు సక్రమంగా అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సిద్ధార్థ రెడ్డి, గ్రామ పరిపాలనా అధికారి రఫీ, రామస్వామి, పంచాయతీ కార్యదర్శి సతీష్, ఫీల్డ్ అసిస్టెంట్, ఆశా వర్కర్లు మరియు ఎస్సీ కమ్యూనిటీ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## డ్రగ్స్, ర్యాగింగ్‌కు దూరంగా ఉండాలి:ఎస్ఐ రాజేష్

### అశ్వాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అవగాహన కార్యక్రమం..

### విద్యార్థులకు మాదకద్రవ్యాల దుష్పరిణామాలపై సూచనలు..



**అశ్వాపురం, జూలై 30 (జనంసాక్షి ):** అశ్వాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ శేషుబాబు అధ్యక్షతన, స్టూడెంట్ కౌన్సిలర్ సీహెచ్. వీర్రాజు ఆధ్వర్యంలో మాదకద్రవ్యాలు, యాంటీ ర్యాగింగ్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి అశ్వాపురం ఎస్ఐ రాజేష్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఎస్ఐ రాజేష్ మాట్లాడుతూ, విద్యార్థులు డ్రగ్స్, ఇతర చెడు వ్యసనాలకు దూరంగా ఉండి చదువుపై దృష్టి పెట్టాలని సూచించారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, ఐపీఎస్ ఆదేశాల మేరకు విద్యాసంస్థల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. డ్రగ్స్ విక్రయం లేదా వినియోగం గురించి సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని, కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రిన్సిపాల్ శేషుబాబు మాట్లాడుతూ, క్రమశిక్షణతో విద్యను అభ్యసించి తల్లిదండ్రులకు, కళాశాలకు, సమాజానికి మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు.



## శ్రీనాథపురం గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాట్లు

**హాలియా జనం సాక్షి జూలై 30**

సీసీ కెమెరాల ద్వారా నేరాలు నియంత్రించవచ్చని హాలియా సీఐ రాఘవరావు ఎస్సై సాయి ప్రశాంత్ అన్నారు గురువారం శ్రీనాథ పురం గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటులో ప్రారంభోత్సవంలో పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతూ. గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం హర్షనీయమన్నారు. : మరియు గ్రామ పరిధిలో శాంతి-సురక్షా పరిరక్షణ మరింత బలపరచడం లక్ష్యంగా శ్రీనాథపురం గ్రామంలో ఆరు సీసీ కెమెరాల ఏర్పాటు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. గ్రామ సర్పంచ్ శ్రీమతి మల్‌రెడ్డి సీతమ్మ ? వెంగల్‌రెడ్డి పాల్గొని, ఈ ఏర్పాటుకు జిల్లా పోలీస్ శాఖకు, గ్రామాభివృద్ధి బృందాలకుకృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలోమాల్‌రెడ్డి భాను చందర్ రెడ్డి, కాలం శేఖర్ రెడ్డి, కాలం కృష్ణ రెడ్డి మరియు ఔఖీఎ గోపాల్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## ఫీజుల బకాయిల కొరకు బిజెవైఎం లడాయి:నాంపల్లి సతీష్

నాంపల్లి,జూలై 30 (జనం సాక్షి)

ఫీజుల బకాయి బిజెపి లడాయి అనే నినాదంతో నాంపల్లి మండల కేంద్రంలో బి జే వై ఎం నాంపల్లి మండల అధ్యక్షులు నాంపల్లి సతీష్ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల,మోడల్ జూనియర్ కళాశాల, కస్తూరిభా గాంధీ జూనియర్ కళాశాలలో ఫీజు రీయింబర్స్‌మెంట్ , స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ విద్యార్థుల సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బి జె వై ఎం జిల్లా అధ్యక్షులు కంబాలపల్లి సతీష్ కుమార్ గారు పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న రూ.15,000 కోట్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు మా డిమాండ్స్ తీర్చకపోతే,ఉద్యమాలు తప్పవని, విద్యార్థుల తరుపున పోరాటానికి బి జె వై ఎం ఎప్పుడు ముందుంటుంది అన్నారు.




## ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉపకార వేతనాలు

# వెంటనే విడుదల చేయాలి..

- విద్యార్థుల హక్కులను ప్రభుత్వం కాలరాస్తోంది..
- భారతీయ జనతా యువమోర్చా



**చండూరు, జూలై 30 (జనంసాక్షి)**

ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉపకార వేతనాల బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా యువమోర్చా ఆధ్వర్యంలో చండూరు మండల కేంద్రంలోని డాన్ బోస్కో జూనియర్ కళాశాలలో విద్యార్థుల సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఫీజుల బకాయిలపై బీజేపీ పోరాటం అనే నినాదంతో నిర్వహించిన ఈ కార్యక్రమానికి భారతీయ జనతా యువ మోర్చా రాష్ట్ర నాయకులు పేర్ల గణేష్ ఆధ్వర్యం వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన భారతీయ జనతా యువమోర్చా జిల్లా అధ్యక్షుడు కంబాలపల్లి సతీష్‌కుమార్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న రూ.15 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉపకార వేతనాల బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పేద, బలహీన వర్గాల విద్యార్థుల భవిష్యత్తు పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. ఫీజుల బకాయిలు చెల్లించకపోవడంతో చదువు పూర్తిచేసిన విద్యార్థులకు ధ్రువపత్రాలు ఇవ్వకుండా కొన్ని విద్యాసంస్థల యాజమాన్యాలు ఇబ్బందులకు గురిచేస్తున్నాయని తెలిపారు. ప్రభుత్వం ఇకనైనా స్పందించి విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఇదే విధంగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే విద్యార్థులతో కలిసి రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. వెంటనే బకాయిలు చెల్లించకపోతే ఎమ్మెల్యేలు, మంత్రులను ప్రజల్లో తిరగనివ్వకుండా నిరసనలు చేపడతామని, వారి ఇళ్లను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పబ్బు వంశీ, సుగుణాచారి, సాయి చందు, రాజు, గణేష్, సాయి ప్రదీప్, భరత్, రాజేష్, శివ, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మండలవ్యాప్తంగా ముమ్మరంగా మొక్కల పంపిణీ

- పచ్చదనం పెంచడమే లక్ష్యంగా ఇంటింటికీ మొక్కలు
- పాల్గొన్న సర్పంచులు, పంచాయతీ పాలకవర్గాలు





**మోటకొండూరు, జులై 30 (జనం సాక్షి):** మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో గురువారం హరితహారంలో భాగంగా ఇంటింటికీ మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని ముమ్మరంగా చేపట్టారు. పచ్చదనం పెంచడమే లక్ష్యంగా గ్రామపంచాయతీల ఆధ్వర్యంలో ప్రజలకు మొక్కలను అందించి, వాటి సంరక్షణపై అవగాహన కల్పించారు. చాడ గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో సర్పంచ్ ఆకుల శ్రీను, వార్డు సభ్యుడు ఈర్ల మైసయ్య పాల్గొని మొక్కలు పంపిణీ చేశారు. ముత్తిరెడ్డిగూడెం లో సర్పంచ్ బుడిగే బాలరాజు, ఉప సర్పంచ్ మంచాల వెంకన్న ఆధ్వర్యంలో ఇంటింటికీ మొక్కలు అందించారు. నాంచారిపేట లో సర్పంచ్ బెల్లి మల్లేష్ యాదవ్,మాటూరు గ్రామంలో సర్పంచ్ జెన్న సిద్ధులు పాల్గొని ప్రజలకు మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ.. పచ్చదనంతోనే ఆరోగ్యకరమైన వాతావరణం లభిస్తుందని, పంచాయతీ అందించిన ప్రతి మొక్కనూ ఇంటి ఆవరణలో నాటి సంరక్షించాలని గ్రామస్తులను కోరారు. ఈ కార్యక్రమాల్లో పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మానవ అక్రమ రవాణాను నిర్మూలించాలి

◆విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎయిడ్ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ వగ్గు సోమన్న

**పెన్ పహాడ్ జూలై 30 (జనం సాక్షి) :**
మానవ అక్రమ రవాణాను నిర్మూలించి వారి హక్కులను కాపాడాలని యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ సూర్యాపేట జిల్లా కోఆర్డినేటర్ వగ్గు సోమన్న అన్నారు. గురువారం మండల పరిధిలోని అనాజిపురం మోడల్ స్కూల్లో ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం జులై 30 ని సందర్భంగా యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ కోడి లింగయ్య అధ్యక్షతన విద్యార్థులకు అవగాహన నిర్వహించారు సందర్భంగా వారు మాట్లాడుతూ 2026 ఇతివృత్తం, మోసం వెనుకచుకున్న ఆన్లైన్ సైబర్ స్కాం సముదాయాలు బలవంతపు నేరాల కార్యక్రమాలపై దృష్టి సారించాలని ఆయన అన్నారు, అక్రమ రవాణా నిరోధక చట్టం 1956 అక్ట్ ప్రకారం వాణిజ్యపరమైన లైంగిక దోపిడీ ,బలవంతపు శ్రమ , మహిళలు మరియు బాలల అక్రమ కొనుగోలు అమ్మకాలు నిరోధించడమే చట్టం యొక్క ఉద్దేశమని ఆయన అన్నారు మైనర్ల రక్షణ చిన్నపిల్లల లేదా మైనర్ల అక్రమ రవాణా చేసి దోపిడికి గురి చేస్తే చట్ట ప్రకారం శిక్షలు అమలు అవుతాయని అన్నారు ఆర్టికల్ 23 1 ప్రకారం మనుషుల అక్రమ రవాణాలను , వెట్టిచాకిరిని పూర్తిగా నిషేధించింది, పోక్స్ చట్టం 2012 యాక్టివ్ ప్రకారం అక్రమ రవాణా గురై చిన్నారులను, లైంగిక వేధింపులు నుండి రక్షించడానికి చట్టం సహాయపడుతుంది అన్నారు. చిన్నారుల సహాయం కొరకు 108 మహిళల సహాయం కొరకు 181 అత్యవసర సహాయం కోసం 112 సమాచారం అందించగలరని కోరారు విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నతం ఎదగాలన్నారు ఈ కార్యక్రమంలో జి సి ఈ సి నెంబర్ కే జయంతి, జి రాజయ్య, ఎయిడ్ సంస్థ కమ్యూనిటీ సోషల్ మొబిలైజర్స్ పట్టేటి ఎలేందర్, గుండు వెంకటేష్, చింతమల్ల సుజాత ఉపాధ్యాయ బృందం విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.





## కమ్యూనిటీ హాల్, ప్రహరీ గోడ నిర్మాణానికి మంత్రి పొంగిలేటికి వినతి

**చంద్రుగొండ, జులై 30( జనంసాక్షి):**
చంద్రుగొండ మండలంలోని తిప్పనపల్లి గ్రామంలో కౌసర్ మసీద్ కు కమ్యూనిటీ హాలు ప్రహరీ గోడ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కౌసర్ మసీద్ సదర్ సయ్యద్ రసూల్ రెవిన్యూ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. 400 మీటర్ల ప్రహరీ గోడ నిర్మాణం అవసరం ఉందని తెలియజేశారు. సానుకూలంగా స్పందించిన మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి త్వరలోనే నిధులు మంజూరు చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. వినతి పత్రం అందజేసిన వారిలో దావూద్ అజీజ్, బషీర్, పాషా తదితరులున్నారు.




## ప్రకృతి వ్యవసాయంపై అవగాహన

**కనగల్లు, జులై 30 (జనం సాక్షి)**
జాతీయ పకృతి వ్యవసాయ మిషన్ కార్యక్రమంలో భాగంగా గురువారం పగిడిమర్రి గ్రామంలోని రైతు వేదికలో రైతులకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల వ్యవసాయ అధికారి బెజవాడ అమరేందర్ గౌడ్ పాల్గొని రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంలో తక్కువ పెట్టుబడి పెట్టి ఉన్న మేలు రకమైన పంటలను పండించినట్లయితే అధిక దిగుబడులను పొందడమే కాకుండా గిట్టు బాటు ధర లభిస్తుందని పేర్కొన్నారు. భూమిలో రసాయన ఎరువుల మోతాదును మించి వాడడంతో భూసారం తగ్గిపోయి రైతుల కు ఆశించిన దిగుబడి రాక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి వస్తుందని అన్నారు. రైతులు పంట మార్పిడి ని అలవర్చుకోవాలని సూచించారు. అనంతరం కూరగాయల సాగుకు సిద్ధం చేసిన భూమిని రైతులతో కలిసి పరిశీలన చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నాగవెల్లి నాగమణి , కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ జిల్లా కన్వీనర్ మాజీ సర్పంచ్ గోలి జగాల్ రెడ్డి, ఏఈఓ గురిజాల కీర్తన రైతులు పాల్గొన్నారు.

## బిజెపి మండల పూర్తిస్థాయి కమిటీని ప్రకటించిన అధ్యక్షులు భూతరాజు భరత్



**కొండమల్లేపల్లి, జులై 30 (జనంసాక్షి):**
కొండమల్లేపల్లి మండల భారతీయ జనతా పార్టీ నూతన కమిటీని పూర్తిస్థాయిలో ప్రకటించిన మండల అధ్యక్షుడు భూతరాజు భరత్ కుమార్ బిజెపి మండల పార్టీ ఉపాధ్యక్షులుగా ఇస్లావత్ రమేష్ నాయక్, బొడ్డుపల్లి ఆంజనేయులు, మెండే లింగస్వామి, కొర్ర వశ్యా నాయక్, మండల ప్రధాన కార్యదర్శిగా బొడ్డు యాదయ్య, కోశాధికారిగా నున్నప్రోలు మహేష్, కార్యదర్శులుగా కుక్కమూడి రాములు, రమావత్ విజయ్, కర్ణాటి పార్వతమ్మ, బొడ్డుపల్లి యాదయ్య, కార్యవర్గ సభ్యులుగా జెంగిటి రమణ, కొండమీది మల్లేష్, రమావత్ సురేష్, ఏడ్పుల జనార్దన్,కొర్ర రాజు నాయక్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు భూతరాజు భరత్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ దేశ హితం కోసం పనిచేస్తుందని తెలిపారు. ప్రధాని మోడీ ప్రవేశపెట్టిన కేంద్ర పథకాలు ప్రపంచ వ్యాప్తంగా ప్రశంసలు పొందాయని అన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతాపార్టీ అధికారంలోకి రావడం ఖాయం అన్నారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు పార్టీ బలోపేతం కోసం పని చేయాలని సూచించారు.

## పత్తి రైతులు రసం పీల్చే పురుగుల నివారణకు చర్యలు చేపట్టాలి..

బెట్ట పరిస్థితుల్లో పంటకు పోషకాలు అందించాలి.. కె.వి.కె. శాస్త్రవేత్తల సూచన..

**చండూరు జూలై 30 (జనంసాక్షి)**



చండూరు మండలం తాస్కానిగూడెం గ్రామంలో గురువారం కె.వి.కె. కంపసాగర్ శాస్త్రవేత్తలు డా. నళిని హిమబిందు, అనిల్‌కుమార్, శ్రీధర్ పత్తి పంట క్షేత్రాలను సందర్శించి రైతులకు పలు సూచనలు చేశారు. ప్రస్తుతం పత్తి పంటలో రసం పీల్చే పురుగుల ఉధృతి తగ్గించేందుకు ఎకరాకు పిప్రోనిల్ 400 గ్రాములు, 13:0:45 ఒక కిలో, ఆగ్రో మిన్ మ్యాక్స్ కలిపి పిచికారీ చేయాలని సూచించారు. ఎల్‌నినో ప్రభావంతో పంట బెట్టకు గురైతే నీటిలో కరిగే యూరియా 2 శాతం, 19:19:19 వంటి పోషకాలను పైపాటుగా 10 రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారీ చేస్తే పంట బెట్ట పరిస్థితి నుంచి కోలు కుంటుందని తెలిపారు. కార్యక్రమంలో మునుగోడు వ్యవసాయ సహాయ సంచాలకులు బి.వేణుగోపాల్, మండల వ్యవసాయ అధికారి పి.మల్లేష్, వ్యవసాయ విస్తరణ అధికారి నవీన్, రైతులు హరినాథరావు, అబ్బనబోయిన లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలి




**వలిగొండ, జూలై 30 (జనంసాక్షి):** భారతీయ జనతా పార్టీ గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేయడానికి ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని బిజెపిమాజీ జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ అన్నారు. భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షుడు బోళ్ల సుదర్శన్ అధ్యక్షతన మండల శాఖ కార్యాలయంలో సార్ మండల ప్రవాస్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా బిజెపి శక్తి కేంద్రాల ప్రబారీల, మండల పదాధికారుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా బిజెపి జిల్లా మాజీ అధ్యక్షుడు పాశం భాస్కర్ పాల్గొని. మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ సంస్థాగత నిర్మాణం బలంగా ఉన్నప్పుడే పార్టీ ప్రతిష్టంగా ఎదుగుతుందని అందుకు అనుగుణంగా ప్రతి కార్యకర్త శక్తివంచన లేకుండా పార్టీ కోసం పనిచేయాలని వారు తెలియజేశారు. శక్తి కేంద్రాల వారిగా సర్ ప్రక్రియను బి ఎల్ ఏ -2 కలిసి వలిగొండ పట్టణంలో లోతుకుంట గ్రామంలో పర్యవేక్షించడం జరిగింది. అక్కడ బి ఎల్ ఓ ద్వారా సర్ ప్రక్రియ నిర్ణీత సమయంలో పూర్తిచేయాలని అందుకు ఆ పార్టీ బి ఎల్ ఏ ల సహకారం తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్ అసెంబ్లీ కో కన్వీనర్ రాచకొండ కృష్ణ, జిల్లా కార్యవర్గ సభ్యులు మైసొల్ల రామ నర్సు, జిల్లా నాయకులు బంధారపు లింగస్వామి, కనతాల అశోక్ రెడ్డి,కందుల తానేష, మంద నరసింహ, బందారపు రాములు, రావుల పద్మారెడ్డి, పాక పుల్లయ్య, బొడిగే ఆనంద్, బచ్చు శ్రీనివాస్, మండల పదాధికారులు మందడి రంజిత్ రెడ్డి, లోడే లింగస్వామి గౌడ్, గంగాధర్ దయాకర్, ఎదురుగట్ల వెంకటేశం, శ్రీనివాస్, గోగు మహేష్, వార్డ్ మెంబర్లు దంతూరి అరుణ్, వీరాచారి, బుంగ మట్ల మహేష్, మైసొల్ల చిన్న మచ్చ గిరి, దయ్యాల వెంకటేష్, ఎర్రవోలు జంగయ్య వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్ర , ఇన్చార్జులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భూదాన్ పోచంపల్లి నూతన ఎస్ఐగా జగన్ బాధ్యతల స్వీకరణ

**భూదాన్ పోచంపల్లి, జూలై 30 (జనం సాక్షి):**




భూదాన్ పోచంపల్లి పోలీస్ స్టేషన్ నూతన సబ్ఇన్‌స్పెక్టర్ (ఎస్ఐ)గా జె.జగన్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పోలీస్ సిబ్బంది ఆయనకు స్వాగతం పలికారు. శాంతి భద్రతల పరిరక్షణకు, ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించేందుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు.

## కక్కిరేణి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు ఎల్ఈడి టీవీ బహుకరణ

రామన్నపేట, జూలై 30 (జనంసాక్షి):
మండలంలోని కక్కిరేణి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు గ్రామ వాస్తవ్యులు పారేపల్లి బిక్షపతి తండ్రి చంద్రయ్య జ్ఞాపకార్థంగా సుమారు రూ.50,000/- విలువగల 55 అంగుళాల ఎల్ఈడి టీవీని బహుకరించడం ఎంతో అభినందనీయమని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. ఉపేందర్ అన్నారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి డిజిటల్ విద్యా విధానంలో ఇలాంటి ఆధునిక సాంకేతిక పరికరాలు విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించడంలో ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ టీవీ ద్వారా డిజిటల్ పాఠాలు, విద్యా వీడియోలు, సృజనాత్మక అభ్యాస కార్యక్రమాలను విద్యార్థులకు మరింత సమర్థవంతంగా అందించే అవకాశం లభిస్తుందని తెలిపారు.
పాఠశాల అభివృద్ధికి నిరంతరం సహకరిస్తూ, విద్యార్థుల భవిష్యత్తు కోసం ముందుకు వస్తున్న పారేపల్లి బిక్షపతి, అలాగే హార్ట్ ఫుల్ నెస్ సంస్థకు పాఠశాల తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. సమాజంలోని దాతలు, సేవాభావం కలిగిన వ్యక్తులు ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ఇదే విధంగా సహకరించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిల్ల మధురవేణి సురేష్,ఉప సర్పంచ్ నడిగోటి పాండు, ఉపాధ్యాయులు గణేష్ , గోపాల్ రెడ్డి , కృష్ణ , ప్రశాంతి , సంధ్య , పంచాయతీ కార్యదర్శి ఉమాశంకర్, ఏ ఏ పి సి చైర్మన్ చిల్ల ప్రేమలత మురళి కృష్ణ, మదూరి సోమేశ్వరరావు , సామాజిక కార్యకర్త వేముల సైదులు , చిల్ల నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# సీతారామ పంప్‌హౌస్‌ను సందర్శించిన బీఆర్ఎస్ రాష్ట్ర మహిళా నాయకురాలు పవని గౌడ్



**అశ్వాపురం, జూలై 30 (జనంసాక్షి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పర్యటనలో భాగంగా బీఆర్ఎస్ రాష్ట్ర మహిళా నాయకురాలు పవని గౌడ్ బీజీ కొత్తూరు పరిధిలోని సీతారామ ప్రాజెక్ట్ పంప్‌హౌస్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సాగునీటి ప్రాజెక్టుల్లో సీతారామ ప్రాజెక్ట్ కీలకమైందని, వేలాది ఎకరాలకు సాగునీరు అందించి రైతాంగ అభివృద్ధికి దోహదపడుతుందని అన్నారు.స్థానిక బీఆర్ఎస్ నాయకులు కోడి అమరేందర్ యాదవ్, మర్రి మల్లారెడ్డి మాట్లాడుతూ, గోదావరి జలాలతో చివరి ఎకరం వరకు సాగునీరు అందించేందుకు బీఆర్ఎస్ కట్టుబడి ఉంటుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారంటీలు, 420 హామీల అమలులో విఫలమైందని విమర్శించారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొల్లు మల్లారెడ్డి, సీనియర్ నాయకుడు జాలే రామకృష్ణారెడ్డి,సర్పంచులు మర్రి సంధ్య,కోర్స అలివేలు, మంద్రు రామకృష్ణ, కోంద్రు సోమయ్య, మాజీ సర్పంచ్ కోడి కృష్ణవేణి, మండల యువజన విభాగం అధ్యక్షుడు గద్దల రామకృష్ణ, మండల ఎస్ సి సెల్ అధ్యక్షులు, ఉప సర్పంచ్ చల్లా రాజేష్, మండల బీసీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ శివారపు డాక్టర్ బాబు,మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుంపెన శ్రీను,మాజీ ఎంపీటీసీ గొర్రెముచ్చ వెంకటరమణ, నాయకులు కడారి వేణు, మందా హుస్సేన్, శెట్టిపల్లి శేఖర్,హర్షవల్లి పవన్,పొడిశెట్టి రాములు గౌడ్,చలమల్ల ఉపేందర్ గౌడ్,పొడిశెట్టి వెంకన్న గౌడ్, మల్లేష్ గౌడ్,కాదర్ గౌడ్ బర్ల మాణిక్యరావు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయిలో గోవిందరెడ్డికి కీలక బాధ్యత

## జాతీయ మానవ హక్కుల- జంతు పరిరక్షణ సంస్థ అధ్యక్షుడిగా నియామకం

**బూర్గంపహాడ్ జూలై 30 (జన్మసాక్షి)**

సనాతన హిందూ ధర్మ పరిరక్షణ, గో సంరక్షణ, జంతు సంక్షేమం, ప్రజా సమస్యల పరిష్కారంలో అందిస్తున్న సేవలను గుర్తిస్తూ టీ. గోవిందరెడ్డిని జాతీయ మానవ హక్కుల- జంతు పరిరక్షణ సంస్థ జాతీయ అధ్యక్షుడిగా నియమించారు. గతంలో జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో వివిధ బాధ్యతలు నిర్వహించిన ఆయనకు తాజాగా జాతీయ స్థాయి బాధ్యతలు అప్పగించినట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా గోవిందరెడ్డి మాట్లాడుతూ, సనాతన హిందూ ధర్మ ప్రచారం, ఆలయాల పరిరక్షణ, నూతన ఆలయాల నిర్మాణానికి సహకారం, గ్రామాల్లో హనుమాన్ చాలీసా పారాయణాలు, హోమాలు నిర్వహించడం వంటి కార్యక్రమాలను కొనసాగిస్తున్నట్లు తెలిపారు. అలాగే గోవుల అక్రమ రవాణాను అడ్డుకోవడం, వాటిని గోశాలలకు తరలించడం, అనారోగ్యానికి గురైన గోవులు, ఇతర జంతువులకు వైద్య సహాయం అందించేలా కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. సమాజంలో ప్రజలు, జంతువులపై జరిగే అన్యాయాలు, సమస్యలపై స్పందిస్తూ వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నానని తెలిపారు. తన సేవలను గుర్తించి జాతీయ




అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించిన సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేలా మరింత బాధ్యతాయుతంగా సేవా కార్యక్రమాలు చేపడతానని గోవిందరెడ్డి పేర్కొన్నారు. అలాగే తన సేవా కార్యక్రమాలను ఎప్పటికప్పుడు ప్రజలకు చేరవేసి ప్రోత్సహిస్తున్న పత్రికలు, టెలివిజన్ ఛానళ్లు, సోషల్ మీడియా వేదికల ప్రతినిధులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గోవిందరెడ్డి ప్రస్తుతం సనాతన హిందూ ధర్మ, గో సంరక్షణ, సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నారు.

# రెండు గ్రామాలకు మళ్లీ రాకపోకలు..

## సర్పంచ్ చొరవతో రహదారి పునర్నిర్మాణం



**తిరుమలాయపాలెం, జూలై 30 (జనంసాక్షి ):** తిరుమలాయపాలెం మండలంలోని పాతర్లపాడు గ్రామ సర్పంచ్ జడల సుష్మ?రమేష్ చొరవతో రెండు గ్రామాల ప్రజలకు ఊరట లభించింది. భారీ దంపర్ల రాకపోకల కారణంగా కుంగిపోయిన కల్వర్టును గుర్తించిన సర్పంచ్ వెంటనే స్పందించి, తన సొంత ఖర్చులతో మరమ్మత్తు పనులు చేపట్టించారు.అంతేకాకుండా, రెండు గ్రామాల మధ్య దెబ్బతిన్న రహదారిని పునర్నిర్మించి, కల్వర్టుకు కొత్త పైపులు ఏర్పాటు చేసి, మట్టితో నింపి రహదారిని పునరుద్ధరించారు. దీంతో రెండు గ్రామాల ప్రజలకు సౌకర్యవంతమైన రాకపోకలు తిరిగి ప్రారంభమయ్యాయి.వర్షాకాలం నేపథ్యం లో రైతులు వ్యవసాయ పనుల కోసం వెళ్లేందుకు, విద్యార్థులు పాఠశాలలకు చేరుకోవడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. గత రెండు రోజులుగా ఆర్టీసీ బస్సులతో పాటు పాఠశాలలకు వెళ్లే ప్రైవేట్ బస్సుల రాకపోకలు కూడా నిలిచిపోయాయి. రహదారి కుంగిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకున్న సర్పంచ్ జడల సుష్మ?రమేష్ వెంటనే స్పందించి, తన సొంత నిధులతో పైపులు తెప్పించి రహదారి పునర్నిర్మాణ పనులను పూర్తి చేయించారు.దీంతో రైతులు, విద్యార్థులు, ప్రయాణికులు మళ్లీ యథావిధిగా రాకపోకలు సాగించగలుగుతున్నారు. సర్పంచ్ తీసుకున్న ఈ తక్షణ చర్యలను స్థానికులు అభినందిస్తూ, ప్రజా సమస్యల పరిష్కారంలో చూపిన సేవాభావాన్ని కొనియాడారు. రెండు గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ సర్పంచ్ జడల సుష్మ?రమేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు.



# కోయగూడెంలో యాదవుల సమావేశం

**టేకులపల్లి, జులై 30(జనంసాక్షి):**

టేకులపల్లి మండలం కోయగూడెం గ్రామంలో యాదవులు సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా యాదవుల సమస్యలపై, ప్రభుత్వం ద్వారా యాదవులకు పశుపోషణకు, పాడి పశువులకు సంబంధించిన పథకాల గురించి సమావేశంలో చర్చించారు. అన్ని రంగాలలో యాదవులు ముందుండాలని, అందుకు యాదవులంతా ఐక్యమత్యంతో యాదవుల బలోపేతానికి కృషి చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా కోయగూడెంలో యాదవ కుల పెద్దమనుషుల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.కుల పెద్ద గొల్ల గా పెరుగు సత్యనారాయణ,కుల సారగొల్ల గా ఎర్రగడ్డ గురవయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎన్నిక కాబడిన వారిరువురిని ఘనంగా సన్మానించారు.



# తుమ్మల పై అసత్య ప్రచారాలు తగవు

## అది గత పాలకుల అనాలోచిత నిర్మాణమే

## మాజీ మంత్రి పువ్వాడ సంస్థకే కాంట్రాక్టు: జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఖాదర్ బాబా మండిపాటు



**ఖమ్మం, (జనంసాక్షి) :** రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుపై కొందరు స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం నిరాధార ఆరోపణలు, అసత్య ప్రచారాలు చేస్తున్నారని, వీటిని జిల్లా ప్రజలు ఎప్పటికీ నమ్మరని ఖమ్మం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎం.డి. ఖాదర్ బాబా మండిపడ్డారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన సదరు చెక్‌డ్యామ్ నిర్మాణాన్ని నిపుణులు, ఇంజనీర్లు మొదట్లోనే వద్దని వారించినా అప్పటి పాలకులు పట్టించుకోకుండా నిబంధనలకు విరుద్ధంగా నిర్మించారని తెలిపారు. నిర్మాణ దశలోనే అది దెబ్బతినడమే కాకుండా, పక్కనే ఉన్న వంతెన భద్రతకే ముప్పుగా మారడంతో ఇంజనీర్ల సూచనల మేరకే అందులోని కొంత భాగాన్ని తొలగించాల్సి వచ్చిందని స్పష్టం చేశారు. ప్రారంభంలో రూ. 4 కోట్ల అంచనా వ్యయంతో తలపెట్టిన ఈ పనులను, ఆ తర్వాత రూ.7.50 కోట్లకు పెంచి అప్పటి మంత్రి పువ్వాడ అజయ్ కుమార్‌కు చెందిన సంస్థకే కట్టబెట్టారని ఖాదర్ బాబా ఆరోపించారు. తీవ్ర నాసిరకం నిర్మాణాల వల్ల ప్రజాధనం బూడిదలో పోసిన పన్నీరుగా మారిందే తప్ప ప్రజలకు ఎలాంటి ప్రయోజనం చేకూరలేదని విమర్శించారు. ఖమ్మం జిల్లా సర్వాంగీణ అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తున్న నాయకుడు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ప్రతిపక్షాలు ఇప్పటికైనా చిల్లర రాజకీయాలు మాని వాస్తవాల ఆధారంగా మాట్లాడాలి. ప్రజల సంక్షేమం, నాణ్యమైన అభివృద్ధే ధ్యేయంగా మంత్రి పనిచేస్తున్నారన్నారు.

# బూర్గంపహాడ్‌లో చేతిపంపు మాయం..

## విచారణకు సీపీఐ డిమాండ్

**బూర్గంపహాడ్ జూలై 30 (జనంసాక్షి ):** బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని ప్రజలకు ఉపయోగపడుతున్న చేతిపంపును గుర్తుతెలియని వ్యక్తులు తొలగించడంపై సీపీఐ ఆందోళన వ్యక్తం చేసింది. ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఎంపీడీవోకు వినతిపత్రం అందజేసింది. వరదల సమయంలో ప్రజలకు ఎంతో ఉపయోగపడే చేతిపంపును తిరిగి అదే ప్రాంతంలో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసింది.



# గుంటుపల్లి పుట్టినరోజున సేవా కార్యక్రమం

## - ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ

**బూర్గంపహాడ్ జూలై 30 (జనంసాక్షి)**

పుట్టినరోజును సేవా కార్యక్రమంతో అర్థవంతం గా జరుపుకుంటూ ఐటీసీ సివిల్ కాంట్రాక్టర్ గుంటుపల్లి రామకృష్ణ మానవత్వాన్ని చాటు కున్నారు. ఆయన జన్మదినాన్ని పురస్కరించుకుని బూర్గంపహాడ్ ప్రభుత్వ ఆసుపత్రిలో అభిమాన యువత ఆధ్వర్యంలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా "పుట్టినరోజు అంటే కేవలం వేడుకలు కాదు.. సమాజానికి సేవ చేయడమే నిజమైన వేడుక" అనే సందేశాన్ని గుంటుపల్లి రామకృష్ణ ఆచరణలో చూపించారని అభిమానులు పేర్కొన్నారు. అనంతరం ఆయనకు శాలువాతో ఘనంగా సన్మానం చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. గుంటుపల్లి రామకృష్ణ సేవా కార్యక్రమాలు పేద ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచి పోతాయని అభిమాన యువత అభిప్రాయ పడింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ అమరేందర్





రెడ్డి, ఎటపాక యువ నాయకుడు విజయ్, అభిమాన యువతతో పాటు పలువురు యువకులు పాల్గొన్నారు.

## మిట్టగూడెం గిరిజన సంక్షేమ ప్రభుత్వ డిగ్రీ బాలుర కళాశాలలో ప్రవేశాలకు ఆహ్వానం

**ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన విద్యార్థులు వెంటనే ప్రవేశాలు పొందాలి : కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ బండారుపల్లి రవి**



**అశ్వాపురం, జూలై 30 (జనంసాక్షి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గంలోని అశ్వాపురం మండలం మిట్టగూడెంలో ఉన్న ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర డిగ్రీ కళాశాలలో 2026?27 విద్యా సంవత్సరానికి వివిధ డిగ్రీ కోర్సుల్లో ప్రవేశాలు కొనసాగుతున్నాయని కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ బండారుపల్లి రవి తెలిపారు. ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని వెంటనే కళాశాలలో ప్రవేశం పొందాలని ఆయన కోరారు. కాకతీయ విశ్వవిద్యాలయం అనుబంధంగా క్రింది డిగ్రీ కోర్సులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. గణితం భౌతిక శాస్త్రం రసాయన శాస్త్రం (ఎంపీసీ)గణితం భౌతిక శాస్త్రం కంప్యూటర్ శాస్త్రం (ఎంపీసీఎస్) వృక్షశాస్త్రం జంతుశాస్త్రం రసాయన శాస్త్రం (బీజెడ్‌సీ) వాణిజ్యశాస్త్రం (బీకాం)వాణిజ్యశాస్త్రం గణక యంత్ర అనువర్తనాలు (బీకాం సీఏ)చరిత్ర ఆర్థిక శాస్త్రం రాజకీయ శాస్త్రం (హెచ్ఈపీ) ఆర్థిక శాస్త్రం రాజకీయ శాస్త్రం ప్రజాపాలన (ఈపీపీ) కొత్తగా ప్రారంభించిన కోర్సులు ,వృక్షశాస్త్రం జంతుశాస్త్రం రసాయన శాస్త్రం (ఎంబీజెడ్‌సీ) వాణిజ్యశాస్త్రం ఆర్థిక నిర్వహణ (బీకాం ఫైనాన్స్)కళాశాలలో విశాలమైన తరగతి గదులు, అనుభవజ్ఞులైన అధ్యాపకులు, గ్రంథాలయం, అధ్యయన గదులు, క్రీడా మైదానం, వసతి గృహం, పోషకాహారంతో కూడిన భోజనం బ్రేక్ ఫాస్ట్ వంటి అన్ని సౌకర్యాలను తెలంగాణ ప్రభుత్వం ఉచితంగా కల్పిస్తోందన్నారు. ఒకసారి మొదటి సంవత్సరం ప్రవేశం పొందిన విద్యార్థులకు డిగ్రీ పూర్తయ్యే వరకు నాణ్యమైన విద్యతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందుతాయని తెలిపారు.గిరిజన విద్యార్థులతో పాటు పరిమిత సీట్ల మేరకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులకు కూడా ప్రవేశ అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ కళాశాల కావడంతో ఉచిత విద్య, వసతి, భోజనం, ఉపకార వేతనాలు తదితర సదుపాయాలను పొందుతూ ఉన్నత విద్యను అభ్యసించేందుకు ఇది మంచి అవకాశమని పేర్కొన్నారు.ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన బాలురు అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లతో వెంటనే కళాశాల యాజమాన్యాన్ని సంప్రదించి ప్రవేశాలు పొందాలని కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ బండారుపల్లి రవి విజ్ఞప్తి చేశారు.




## వర్షాకాలంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**మండల పరిషత్ సమావేశంలో భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు**

**భద్రాచలం జూలై 30 (జనంసాక్షి)**
వర్షా కాలాన్ని దృష్టిలో ఉంచుకుని అన్ని శాఖలు అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు అన్నారు. గురువారం భద్రాచలం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో నిర్వహించిన మండల స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమయంలో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో సమావేశమై మండలంలో చేపడుతున్న అభివృద్ధి పనులు, ప్రజా సమస్యలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలో ఆరోగ్య శాఖ అధికారులు వైరల్ జ్వరాలు, సీజనల్ వ్యాధుల నివారణకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించి ప్రజలకు సకాలంలో నాణ్యమైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. అదేవిధంగా తాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్, రహదారులు తదితర మౌలిక సదుపాయాల విషయంలో అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సూచించారు. ప్రజలకు అవసరమైన ప్రభుత్వ సేవలు ఎలాంటి ఆటంకాలు లేకుండా అందేలా ప్రతి శాఖ బాధ్యతాయుతంగా పనిచేయాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి లబ్ధిదారు చేరేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సమావేశంలో గ్రామ సర్పంచ్ పూనెం కృష్ణ, ఇన్చార్జి ఎంపీడీవో, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు, సహకార సంఘం అధ్యక్షులు అబ్బినేని శ్రీనివాస్తో పాటు వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# పడకేసిన పారిశుధ్యం

- కొత్త కాలనీలో అరణ్యాన్ని తలపిస్తున్న జనవాసాలు..
- సీపీఎం పట్టణ కార్యదర్శి ఎరంశెట్టి వెంకట రామారావు..



**భద్రాచలం జూలై 30 (జనంసాక్షి)**
భద్రాచలంలోని 14 వ వార్డు పరిధిలోని అశోక్ నగర్ కొత్త కాలనీలో పంచాయతీ అధికారుల నిర్లక్ష్య ఫలితంగా పారిశుధ్యం పడకేసిందని జనవాసాలు అడవిని తలపిస్తున్నాయని సీపీఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రంశెట్టి వెంకట్రామారావు ఆరోపించారు. గురువారం 14వ వార్డు కమిటీ ఆధ్వర్యంలో అశోక్ నగర్ కొత్త కాలనీలో జనావాసాల మధ్య విచ్చలవిడిగా పెరిగిన చెట్లను పొదలను పరిశీలించారు. ఈ సందర్భంగా వెంకట రామారావు మాట్లాడుతూ ఇళ్ల మధ్య ఖాళీ స్థలాలలో అడవిని తలపించే విధంగా చెట్లు మొదలు పెరిగిపోయిన పంచాయితీ అధికారులు గానీ స్థానిక ప్రజాప్రతినిధులు గాని పట్టించుకోవడంలేదని విమర్శించారు. వర్షాకాలం నేపథ్యంలో ఇళ్ల మధ్య చెట్లు పెరిగి విషసర్పాలు ప్రమాదకరంగా సంచరిస్తున్నాయని అన్నారు. ఖాళీ స్థలాలలో చెట్లు పెరిగిపోతున్నాయని గతంలో పలుమార్లు పంచాయతీ అధికారులకు స్థానిక ప్రజలు విన్నవించిన స్పందించడం లేదని ఆయన ఆరోపించారు. ఇప్పటికే దోమలు పందులతో ప్రజలు రోగాల బారిన పడుతుంటే ప్రజా ఆరోగ్యాన్ని కాపాడాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు ఉంటున్నారని అన్నారు. ఖాళీ స్థలాల యజమానులకు కనీసం పంచాయతీ అధికారులు ఇటువంటి హెచ్చరికలు జారీ చేయకపోవడం వల్లే జనావాసాల మధ్య అడవిని తలపించే విధంగా పిచ్చి చెట్లు పెరిగి ప్రమాదకరంగా తయారయ్యాయని అన్నారు. అశోక్ నగర్ కొత్త కాలనీ పరిధిలో పంచాయతీ అధికారులు యుద్ధ ప్రాతిపదికన పారిశుద్ధ్య పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. కొత్త కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించకపోతే పంచాయతీ కార్యాలయాన్ని ముట్టడిస్తామని ఈ సందర్భంగా వెంకట్రామారావు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పొరెల్లి సంతోష్ కుమార్, పట్టణ కమిటీ సభ్యులు చాట్ల శ్రీనివాసరావు, శాఖా కార్యదర్శులు గోవర్ధన ఝాన్సీ, ఎర్రంశెట్టి పూర్ణిమ, డివైఎఫ్ఐ నాయకులు సతీష్ బాబు, సీనియర్ పార్టీ సభ్యులు చెన్నూరు వెంకటరమణ, హైమావతి, ఆదిలక్ష్మి, సుశీల, లంబురమణ, కందుల మునీశ్వరరావు పాల్గొన్నారు.



## మానవ అక్రమ రవాణా నిర్మూలనకు
# అవగాహనే మార్గం

**ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు**

**ఖమ్మం, జూలై 30 (జనం సాక్షి):**
ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళా, శిశు, దివ్యాంగులు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఖమ్మంలోని ఐడీఓసీ ప్రగతి సమావేశ మందిరంతో పాటు మహిళా ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఇందిరానగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, మంచుకొండ జెడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు, ప్రజలకు మానవ అక్రమ రవాణాపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ మహిళలు, పిల్లల భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఉద్యోగాలు, విదేశీ అవకాశాలు, వివాహాలు, విద్య పేరుతో జరిగే మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. "ట్రాఫ్ బిహైండ్ ది స్కామ్" అనే అంశానికి అనుగుణంగా ఆన్‌లైన్ మోసాలు, నకిలీ ఉద్యోగ ప్రకటనలు, సోషల్ మీడియా మోసాలను నమ్మవద్దని హెచ్చరించారు. మహిళా హెల్ప్‌లైన్ 181, చైల్డ్ హెల్ప్‌లైన్ 1098, అత్యవసర సేవల 112, సఖి సేవల వినియోగంపై అవగాహన కల్పించారు. అనంతరం అవగాహన పోస్టర్లను ఆవిష్కరించి, మానవ అక్రమ రవాణాను అరికట్టేందుకు అప్రమత్తంగా ఉంటామని అధికారులు, సిబ్బంది, విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓలు, ఏసీడీపీఓలు, డీహెచ్ఈడబ్ల్యూ సిబ్బంది, డీసీపీఓ, డీసీపీయూ, చైల్డ్‌లైన్, పోలీసు శాఖ, భరోసా కేంద్రం, సఖి, షీ టీమ్స్, సీడబ్ల్యూసీ సభ్యులు, ప్రజ్వాల ఎన్జీఓ ప్రతినిధులు, విద్యాసంస్థల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రీడా పోటీలు



**భద్రాచలం జూలై 30 (జనంసాక్షి)**
భద్రాచలంలో కొత్తగూడెం జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం జిల్లా స్థాయి అథ్లెటిక్స్ ఎంపికలు ఉత్సాహంగా నిర్వహించబడ్డాయి. ఈ పోటీలను భద్రాచలం గ్రామ సర్పంచ్ కృష్ణదొర ఒలింపిక్ జెండాను ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా జిల్లా నలుమూలల నుంచి సుమారు 200 మంది అథ్లెట్లు పాల్గొనడం జరిగిందన్నారు. ఇదే ఉత్సాహంతో రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని జిల్లాకు అత్యధిక పతకాలు సాధించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని క్రీడాకారులకు సూచించారు. సరస్వతి శిశు మందిర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాతాజీ మాట్లాడుతూ, ఈ పోటీల్లో అధిక సంఖ్యలో గిరిజన క్రీడాకారులు పాల్గొనడం ఎంతో సంతోషదాయకమన్నారు, భవిష్యత్తులో వారు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించే సామర్థ్యం కలిగి ఉన్నారని తెలిపారు. జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి కె. మహీధర్ మాట్లాడుతూ ఈ జిల్లా స్థాయి ఎంపికల్లో ప్రతిభ కనబరిచిన 40 మంది అథ్లెట్లను ఎంపిక చేసి, వచ్చే నెల 7వ తేదీన హనుమకొండలో జరగనున్న రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ కు జిల్లా తరఫున పంపనున్నట్లు తెలిపారు. అనంతరం క్రికెట్ గ్రౌండ్ నిర్వాహకులు సిద్ధారెడ్డి విజేతలకు పతకాలు ప్రదానం చేసి అభినందించారు. అథ్లెటిక్స్ అసోసియేషన్ కన్వీనర్ జి. గిరి ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఎంపికలను జిల్లా అథ్లెటిక్స్ కోచ్ పి. నాగేంద్ర పర్యవేక్షించగా, అథ్లెటిక్స్ కోచ్ లు నాగరాజు, మల్లికార్జున్, శ్వేత, విజయ లక్ష్మి, అసోసియేషన్ కోశాధికారి బి హనుమంతరావు నిర్వహించారు.

### మాటలకే పరిమితమైన నాయకులు ఎందరో..

# చేతల్లో చూపిన ఉమారాణి-అభినయ్

**ఎంతోకాలం నిరీక్షణకు తెర... మోసంగి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించిన సర్పంచ్ ఉమారాణి : అభినయ్ కృషి**

**గుర్రంపోడు, జూలై 30 (జనంసాక్షి)**
మోసంగి గ్రామ ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న బస్సు సౌకర్యం ఎట్టకేలకు అందుబాటులోకి రావడంతో గ్రామంలో ఆనందోత్సాహాలు నెలకొన్నాయి. గ్రామ ప్రజల చిరకాల కోరికను నెరవేర్చేందుకు గ్రామ సర్పంచ్ శ్రీమతి ఉమారాణి, అభినయ్ సంబంధిత రవాణా శాఖ అధికారులతో పలుమార్లు సమావేశాలు నిర్వహించి, గ్రామ పరిస్థితులను వివరించి, నిరంతరం సమన్వయం చేయడంతో బస్సు సేవలు ప్రారంభమయ్యాయి. ఇప్పటి వరకు గ్రామానికి నేరుగా బస్సు సౌకర్యం లేకపోవడంతో విద్యార్థులు విద్యాసంస్థలకు వెళ్లేందుకు, ఉద్యోగులు తమ కార్యాలయాలకు చేరుకోవడానికి, రైతులు వ్యవసాయ ఉత్పత్తులను మార్కెట్‌కు తరలించడానికి, మహిళలు మరియు వృద్ధులు ఆసుపత్రులు, ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారు. చాలామంది గ్రామానికి దూరంగా ఉన్న ప్రధాన రహదారి వరకు నడిచి వెళ్లి అక్కడి నుంచి బస్సులు ఎక్కాల్సిన పరిస్థితి ఉండేది. వర్షాకాలంలో ఈ ఇబ్బందులు మరింత తీవ్రమయ్యేవి. ప్రస్తుతం బస్సు సేవలు ప్రారంభం కావడంతో గ్రామ ప్రజల రవాణా సమస్యకు శాశ్వత పరిష్కారం లభించినట్లైందని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు, మహిళలు, వృద్ధులకు ఈ సేవలు ఎంతో ఉపయోగపడనున్నాయని గ్రామస్తులు పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధిలో ఇది ఒక కీలక మైలురాయిగా నిలుస్తుందని వారు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మాట్లాడుతూ, ప్రజలకు ఇచ్చిన హామీని నిలబెట్టి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించిన గ్రామ సర్పంచ్ శ్రీమతి ఉమారాణి, అభినయ్‌లకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంలో వారు చూపుతున్న చొరవ అభినందనీయమని కొనియాడారు. ఇదే స్ఫూర్తితో




గ్రామ అభివృద్ధికి అవసరమైన మరిన్ని మౌలిక సదుపాయాలు కల్పించి, ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. గ్రామానికి బస్సు సౌకర్యం అందుబాటులోకి రావడం వల్ల గ్రామం?పట్టణాల మధ్య రాకపోకలు మరింత సులభతరం కావడంతో పాటు విద్య, వైద్యం, ఉపాధి, వ్యవసాయ రంగాలకు కూడా ఇది ఎంతో ప్రయోజనకరంగా మారుతుందని గ్రామ పెద్దలు, యువత అభిప్రాయం వ్యక్తం చేశారు.

## మండల పిఆర్టియు ఉపాధ్యాయ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

**అధ్యక్షుడిగా ఉప్పు నాగయ్య ప్రధాన కార్యదర్శిగా సామ ఇంద్రారెడ్డి**





**నూతనకల్ జూలై30 ( జనంసాక్షి):** పిఆర్ టియు ఉపాధ్యాయ సంఘం 2026 – 2028 గాను 2సంవత్సరాలు నూతనకల్ మండల కార్య వర్గాన్ని గురువారం నూతనకల్ మండల కేంద్రంలో ఎన్నుకున్నారు. పిఆర్టియు ఉపాధ్యాయ సంఘం మండల అధ్యక్షుడుగా ఉప్పు నాగయ్య,ప్రధాన కార్యదర్శిగా సామ ఇం ద్రారెడ్డి ని మండలంలోని పిఆర్ టియు ఉపాధ్యాయ సంఘం సభ్యులు ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా పిఆర్టియు అధ్యక్షుడు తంగెళ్ల జితేందర్ రెడ్డి,తీగల నరేష్ హాజరై వారిని అభినందించారు. ప్రభుత్వ పాఠశాలలు, ఉపాధ్యాయుల సమస్యలు విద్యార్థిని విద్యార్థుల సమస్యలు ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పిల్లలకు ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని పిఆర్ టియు జిల్లా నాయకులు, సభ్యులు వారిని కోరారు వారు కూడా సంఘం బలోపేతం కోసం అహర్నిశలు కృషి చేస్తామని ఉప్పు నాగయ్య, సామ ఇంద్రారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘ నాయకులు వీరబోయిన వెంకటేశ్వర్లు ఉట్కూరి కల్పన రాపర్తి వీరేష్ కందుకూరి శివశంకర్ చింతరెడ్డి రామలింగారెడ్డి చెవుగాని వెంకటయ్య మహేశ్వరం వెంకటయ్య మేడిపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## డిసెంబరు నాటికి ఆయిల్ ఫామ్ కర్మాగారాన్ని రైతులకు అందుబాటులోకి తేవాలి

**అనుముల, జూలై 30 (జనం సాక్షి):**
నల్లగొండ జిల్లా అనుముల మండలం యాచారం గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఆయిల్ ఫామ్ కర్మాగారాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. కర్మాగార నిర్మాణ పనుల పురోగతిని క్షుణ్ణంగా సమీక్షించి, ఈ ఏడాది డిసెంబరు నాటికి రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని సంస్థ ప్రతినిధులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఉద్యానశాఖ ద్వారా అమలవుతున్న పథకాలను రైతులు సద్వినియోగం చేసుకొని ఆయిల్ ఫామ్ సాగును విస్తరించాలని కలెక్టర్ సూచించారు. జిల్లాకు నిర్దేశించిన ఆయిల్ ఫామ్ సాగు లక్ష్యాలను ఈ ఏడాదిలోనే పూర్తిచేసి, అదనపు లక్ష్యాలను కూడా స్వీకరించేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమల అధికారి శేఖర్, జిల్లా వ్యవసాయ అధికారి వినోద్‌కుమార్, హాలియా సహాయ వ్యవసాయ అధికారి సరిత, కంపసాగర్ వ్యవసాయ విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ రాములమ్మ, అనుముల ఉద్యాన అధికారి మురళి, ఉద్యానశాఖ అధికారులు ప్రవీణ్‌కుమార్, అనంతరెడ్డి, శ్వేత, నసీమా, రిషిత, రవినాయక్, విద్యాసాగర్, పతంజలి సంస్థ ఉప ప్రధాన నిర్వాహకుడు యాదగిరి, యాచారం గ్రామ సర్పంచి కుందూరు స్వాతి, కొత్తలూరు గ్రామ సర్పంచి రాంబాబు, సిద్ధార్థరెడ్డి, మాజీ జిల్లా పరిషత్ ఉపాధ్యక్షుడు ఇరిగి పెద్దులు, పరిసర గ్రామాల రైతులు, ఉద్యాన విస్తరణ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, వ్యవసాయ శాఖ సిబ్బంది, సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.



## విద్యార్థులు క్రమశిక్షణ నిజాయితీతో చదువుల్లో రాణించాలి

- ఎస్పిఆర్ పాఠశాలలో విద్యార్థి నాయకులకు బ్యాడ్జీలు అలంకరించిన సిఐ నవీన్ కుమార్
- ఆనందోత్సవాల నడుమ విద్యార్థి నాయకుల బాధ్యతల స్వీకారోత్సవం

**కొండమల్లేపల్లి, జులై 30 (జనంసాక్షి):**
కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని పాత శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో గల ఎస్పిఆర్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్‌లో గురువారం విద్యార్థి నాయకుల బాధ్యతల స్వీకారోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 2026?27 విద్యా సంవత్సరానికి ఎన్నికైన విద్యార్థి నాయకులకు బాధ్యతలను అధికారికంగా అప్పగించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న కొండమల్లేపల్లి సిఐ నవీన్ కుమార్ కి విద్యార్థులు సెల్యూట్‌లతో ఘన స్వాగతం పలికారు. బ్యాండ్ మేళంతో సగౌరవంగా ఆయనను సభా ప్రాంగణానికి తీసుకువచ్చారు. అనంతరం నూతన విద్యార్థి నాయకులకు బ్యాడ్జీలు ప్రధానం చేసి బాధ్యతలను అధికారికంగా అప్పగించి జాతీయ గీతాలాపన చేశారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న సిఐ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ క్రమశిక్షణ, నిజాయితీ, బాధ్యతాయుత నాయకత్వం ప్రతి విద్యార్థికి అత్యంత అవసరమని పేర్కొన్నారు. విద్యార్థి నాయకులు బాధ్యతా యుతంగా వ్యవహరిస్తూ, సమాజంలో మంచి గుర్తింపును సంపాదించి, ఇతరులకు ఆదర్శంగా నిలవాలని విద్యార్థులకు సూచించారు. నాయకత్వం అంటే ఇతరులకు సేవ చేయడం క్రమశిక్షణ నిజాయితీతో ఉండి చదువులో రాణించాలన్నారు. సైబర్ నేరాలు, డ్రగ్స్, రోడ్డు ప్రమాదాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. మీరే మీ పాఠశాలకు, సమాజానికి ఆదర్శంగా నిలవాలని విద్యార్థులకు సూచించారు. క్రమశిక్షణే విజయానికి మొదటి మెట్టు అని నాయకులుగా ఎన్నికైన మీరు ఎస్పిఆర్ పాఠశాలకు మంచి పేరు ప్రతిష్టలు తేవాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ నన్నూరి రామ్‌రెడ్డి నూతన నాయకులను అభినందించి వారికి అప్పగించిన బాధ్యతలను అంకితభావంతో నిర్వహించాలని సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పాల్వాయి సునీతా రెడ్డి విద్యార్థి నాయకులతో ప్రమాణ స్వీకారం చేయించి పాఠశాల ప్రతిష్ఠను మరింత పెంపొందించే విధంగా సేవలందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## బాల్య మిత్రుడి కుటుంబానికి అండగా నిలిచిన స్నేహితులు

**రూ.27 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేత.. మానవత్వాన్ని చాటుకున్న యువకులు**

**ఖమ్మం రూరల్,జూలై 30:(జనంసాక్షి)**
ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని ముత్త గూడెం గ్రామానికి చెందిన మేకల నాగేశ్వరరావు (38) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఆయనకు భార్య,ఇద్దరు కుమార్తెలు ఉండటంతో కుటుంబం విషాదంలో మునిగిపోయింది. నాగేశ్వరరావు ఎం. వెంకటాయ పాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యాభ్యాసం చేశారు. తమ బాల్య మిత్రుడు అకాల మరణం చెందాడన్న విషయం తెలుసుకున్న సహ విద్యార్థులు, స్నేహితులు స్పందించి మానవత్వాన్ని చాటుకున్నారు. మిత్రులు అందరూ కలిసి రూ.27 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని సేకరించి గురువారం ఆయన కుటుంబ సభ్యులకు అందజేశారు. కష్టసమయంలో స్నేహితులు అండగా నిలవడం అభినందనీయమని గ్రామస్తులు, మహిళలు పేర్కొన్నారు. నాగేశ్వరరావు కుటుంబానికి అవసరమైనప్పుడు తమ సహకారం కొనసాగుతుందని స్నేహితులు తెలిపారు. స్నేహబంధం అంటే ఇదేనని, ఆపదలో తోడుగా నిలవడమే నిజమైన మానవత్వమని పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమం లో శీలం సుధాకర్,బేతంపూడి నానయ్య,పోతర్ల సతీష్,దరిపల్లి అప్పారావు, మంకేన ఉమాపతి,కామల్ల వెంకట్,గుదే యల్లయ్య, వడ్లమూడి రాంబాబు, వేముల పాపారావు, సామల విజయ్,పిల్లల మర్రి వెంకటేశ్వర్లు,నంద్ర మధు కృష్ణ,రెంటాల నాగేశ్వర్రావు,పాపిట్ల సంజీవరావు,తద్దె వెంకటనారాయణ,దేవరశెట్టి రామారావు, రెంటాల సతీష్,లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



### ప్రచారం కాదు.. సేవే ముఖ్యం..

# పాశం గోపాల్ రెడ్డి మరో గొప్ప సేవ

**◆విద్యార్థినుల భద్రత కోసం ముందుకొచ్చిన పాశం గోపాల్ రెడ్డి..**

**◆సొంత ఖర్చులతో పరిశుభ్రత పనులు**







**గుర్రంపోడు, జూలై 30 (జనంసాక్షి)**
ప్రజా సేవే పరమావధిగా ముందుకు సాగుతున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి మరోసారి తన సేవా తత్వాన్ని చాటుకున్నారు. నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం గుర్రంపోడు మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం & జూనియర్ కళాశాలలో విద్యార్థినుల ఆరోగ్యం, భద్రతను దృష్టిలో ఉంచుకుని తన సొంత ఖర్చులతో విస్తృత స్థాయిలో పరిశుభ్రత కార్యక్రమాన్ని చేపట్టారు. పాఠశాల ఆవరణలో పెరిగిన పిచ్చి మొక్కలు, చెట్ల కొమ్మలు, చెత్తాచెదారాన్ని తొలగించి విద్యార్థినులు స్వచ్ఛమైన, సురక్షితమైన వాతావరణంలో విద్యాభ్యాసం కొనసాగించేలా ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. ఎలాంటి ప్రచార ఆర్భాటాలకు తావివ్వకుండా, సమాజం పట్ల తన బాధ్యతగా భావించి ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం స్థానికులను ఆకట్టుకుంది. ఈ సందర్భంగా పాఠశాల ప్రత్యేక అధికారి డి. విజయశ్రీ మాట్లాడుతూ, విద్యార్థినుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఎలాంటి స్వార్థం లేకుండా సొంత నిధులతో పరిశుభ్రత పనులు చేపట్టిన పాశం గోపాల్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాల అభివృద్ధి పట్ల ఆయన చూపుతున్న చొరవ ప్రశంసనీయమని కొనియాడారు. విద్యార్థినులు కూడా పాశం గోపాల్ రెడ్డి చేసిన సేవను అభినందిస్తూ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులు కూడా సమాజం పట్ల ఇలాంటి బాధ్యతతో ముందుకు వస్తే ప్రభుత్వ విద్యాసంస్థలు మరింత అభివృద్ధి చెందుతాయని వారు అభిప్రాయపడ్డారు. స్థానికులు మాట్లాడుతూ, "రాజకీయాలకు అతీతంగా ప్రజల అవసరాలను గుర్తించి వెంటనే స్పందించడం పాశం గోపాల్ రెడ్డి ప్రత్యేకత. విద్యార్థినుల ఆరోగ్యం, భద్రత కోసం సొంత ఖర్చులతో చేపట్టిన ఈ పరిశుభ్రత కార్యక్రమం ఆయన సేవాభావానికి నిదర్శనం" అని ప్రశంసించారు. ప్రజా సమస్యల పరిష్కారంతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ నిరంతరం ముందుండే నాయకుడిగా పాశం గోపాల్ రెడ్డి గుర్తింపు పొందుతున్నారని పేర్కొన్నారు.

### ఎమ్మెల్యే చొరవ తో తుంగతుర్తి లోనే ఫైర్ స్టేషన్ ఏర్పాటు

**కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు రేగటి రవి గౌడ్**



**తుంగతుర్తి జులై 30 (జనంసాక్షి)**
తుంగతుర్తి నియోజకవర్గానికి మంజూరైన ఫైర్ స్టేషన్ స్థానిక ఎమ్మెల్యే మందుల సామేలు చొరవ తో తుంగతుర్తి లోనే ఏర్పాటు చేస్తున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేగటి రవి గౌడ్ అన్నారు, గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ స్థానిక శాసనసభ్యులు మందుల సామెల్ కృషి ఫలితమే తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రానికి ఫైర్ స్టేషన్ మంజూరైందని అన్నారు. ఈ మేరకు ఎమ్మెల్యే ఫైర్ స్టేషన్ తుంగతుర్తి మండల కేంద్రంలో ఏర్పాటు చేస్తున్నట్లు పత్రికా ప్రకటన విడుదల చేసినట్లు తెలిపారు, ఈ ప్రాంతంలో అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు అగ్నిమాపక కేంద్రానికి దూరంగా ఉన్న సూర్యాపేట నుంచి తుంగతుర్తికి ఫైర్ సిబ్బంది వచ్చేవరకు భారీగా నష్టం జరిగేదని తెలిపారు. తుంగతుర్తిలో అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు జరిగితే ఈ మండలానికి దగ్గరగా ఉన్న ఐదు మండలాలకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. సామెల్ ఎమ్మెల్యే అయిన తర్వాత నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఎమ్మెల్యే చేస్తున్న అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలన్నారు. తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రానికి ఫైర్ స్టేషన్ మంజూరు చేసినందుకుగాను స్థానిక శాసనసభ్యులు మందుల స్వాములకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు దాసరి శ్రీను, చింతకుంట్ల బాబు, రుద్ర రామచంద్రు, రాఘవులు తదితరులు పాల్గొన్నారు.

### బోడు ఎక్స్ రోడ్డు ఆటో అడ్డ ఐ ఎఫ్ టి యు స్టిక్కర్ల ఆవిష్కరణ

**టేకులపల్లి, జులై 30(జనంసాక్షి):**
బోడు ఎక్స్ రోడ్డు నుండి వివిధ ప్రాంతాలకు ఆటోల ద్వారా ప్రయాణికులను సురక్షితంగా వారి గమ్య స్థానాలకు చేరుస్తున్న బోడు ఎక్స్ రోడ్డు ఆటో యూనియన్ (ఐ ఎఫ్ టి యు)ఆధ్వర్యంలో గురువారం ఐ ఎఫ్ టి యు స్టిక్కర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఐ ఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు డి ప్రసాద్ బోడు ఎక్స్ రోడ్డు యూనియన్ ( ఐ ఎఫ్ టి యు) అధ్యక్షులు ఎండి షఫీ, కార్యదర్శి నెల్లూరి శ్రీనివాస్, నాయకులు ధరావత్ శ్రీను,సురేష్ లు మాట్లాడుతూ ఆటో కార్మికులందరూ సమిష్టిగా ఐక్యంగా నిలబడా లని సమస్యల పరిష్కారం కోసం సమిష్టిగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఆటో కార్మికులు ప్రయాణికుల ఎడల సోదర భావంతో మెలగాలని ఇతర చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని అన్నారు. ఇతర వాహనాలకు అంతరాయం కలిగించకుండా ప్రతి ఒక్కరితో మర్యాదపూర్వకంగా క్రమశిక్షణతో మెలగాలని కోరారు. మండలంలో యూనియన్ అభివృద్ధికి బోడు ఎక్స్ రోడ్డు ఆటో యూనియన్ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం ఆటో కార్మికులకు సంవత్సరానికి నిరుద్యోగ భృతి 12 వేల రూపాయలు విడుదల కొరకు ఐ ఎఫ్ టి యు ఇచ్చే పిలుపులో భాగంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో సతీశ్,సాయి, పవన్, మహేష్, సందీప్, జంపన్న, చుక్కయ్య తదితరులు పాల్గొన్నారు.






# పలచబడుతున్న మానవ సంబంధాలు

**○హోదా, డబ్బు, అహం కంచెలు ○ఆప్యాయతలు అంతరించే ప్రమాదం**

**హుజూర్‌నగర్, (జనంసాక్షి) :**
గత 30-40 ఏళ్లలో మన కుటుంబ, మానవ సంబంధాల్లో వచ్చిన మార్పును గమనిస్తే గుండె బరువెక్కుతుంది. ఒకప్పుడు ఆస్తులు లేకున్నా, హోదా లేకున్నా మనుషుల మధ్య చిక్కని అనుబంధాలు ఉండేవి. నేడు సౌకర్యాలు పెరిగాయి, కానీ సంబంధాలు పలచబడ్డాయి.

**ఆనాడు..**
ఒకరికి ఒకరు చేదోడుగా ఉండేవారు. కష్టసుఖాల్లో కలిసి పాలుపంచుకునేవారు. ఇంట్లో శుభకార్యమైనా, విషాదమైనా 10 మంది చుట్టాలు వారం ముందు నుంచే వచ్చి ఉండేవారు. రాత్రిళ్లు ఆరుబయట మంచాలు వేసుకుని కబుర్లు చెప్పుకునేవారు. ఎవరి పిల్లలు ఏది సాధించినా "మా మనవడు", "మా మేనల్లుడు" అని మొత్తం కుటుంబం గర్వంగా చెప్పుకునేది.

**ఎప్పుడు మారింది?**
1983-84 తర్వాత కార్పొరేట్ విద్య, కెరీర్ పోటీ మొదలైంది. సర్వీస్ సెక్టార్ వచ్చి ఆర్థిక స్థితిగతులు వేగంగా మారాయి. అప్పటి నుంచి సంబంధాల్లోనూ పోటీ మొదలైంది. పిల్లల్లో ఈర్ష్య, పెద్దల్లో అసూయ చోటు చేసుకుంది. మొదట్లో విజయం సాధించినవారు కుటుంబానికి దారి చూపేవారు. ఇప్పుడు "నా పిల్లల సాలరీ ప్యాకేజ్", "కొన్న ఆస్తి", "చేయించుకున్న నగలు" గురించే మాట. ఆప్యాయమైన పలకరింపులు మొక్కుబడిగా మారాయి. అన్నీ కమర్షియల్ అయిపోయాయి.

**ఈనాడు..**
ఎంత దగ్గరి కార్యక్రమైనా "పక్కవాడి కన్నా ఘనంగా" చేయాలనే ప్రదర్శన తప్ప, మనవాళ్లను దగ్గరకు తీసుకునే తపన లేదు. రక్త సంబంధీకులు పక్కనే ఉన్నా ఆత్మీయత లేదు. చిన్న కారణాలకే అహం, అతిశయం. గిరులు గీసుకుని బతకడం అలవాటైంది.



వయసు పెరిగే కొద్దీ ఓర్పు, సహనం పెరగాల్సింది పోయి ద్వేషాలు పెంచుకుంటున్నాం. 90% కుటుంబాల్లో పిల్లలు దూరంగా ఉన్నారు. పెద్దతనంలో తోడు అవసరమైనా సర్దుబాటు ధోరణి లేదు. దగ్గరి వాళ్ల మధ్య మాటలు లేకపోవడం మామూలైంది.

**ఒక చక్కని డైలాగ్ గుర్తుకు వస్తుంది**
బి"మనం బాగున్నప్పుడు లెక్కలు చూసుకుని... కష్టాల్లో ఉన్నప్పుడు విలువలు మాట్లాడకూడదు" వలసలు, ఫ్యామిలీ ప్లానింగ్‌తో ఇప్పటికే కుటుంబాల సైజ్ తగ్గింది. దానికి తోడు మనమే కట్టుకున్న అహం గోడలు. పిల్లలు రిలేషన్స్ కాపాడుకుందామన్నా పెద్దలు అడ్డుపడుతున్నారు.

**ఇప్పటికైనా ఆలోచిద్దాం**
"నీ ఇంటికి వస్తే ఏమి పెడతావు? నా ఇంటికి వస్తే ఏమి తెస్తావు?" అనే భావన నుంచి బయటకు రావాలి. మన చిన్ననాటి రోజులే బంగారు రోజులు. రేపు మన తర్వాత మన పిల్లలకు "మనవాళ్లు" అనే వారే లేకుండా చేస్తున్నాం. ఆరోగ్యంగా, సక్రమంగా ఉన్నప్పుడే అహం, అతిశయం వదిలి మనవాళ్లతో కలిసి ఉందాం. సహాయం చేద్దాం. లేకుంటే మిగిలేది ఒంటరితనం మాత్రమే. సమాజం నుంచి ఏమి ఆశిస్తాం? ముందు మన కుటుంబాలను మనమే కాపాడుకుందాం.

### బస్సును తప్పించే క్రమంలో ప్రమాదం..

# ఆగి ఉన్న కారును ఢీకొన్న టాటా ఏసీ

### నలుగురికి స్వల్ప గాయాలు.. కారు ప్రయాణికులు సురక్షితం



**మోటకొండూరు, జులై 30 (జనం సాక్షి):** మండల పరిధిలోని కాటేపల్లి – ముత్తిరెడ్డిగూడెం గ్రామాల మధ్య గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో నలుగురు వ్యక్తులకు గాయాలయ్యాయి. స్థానికులు మరియు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... హైదరాబాద్‌కు చెందిన నలుగురు వ్యక్తులు కారులో సూర్యాపేట జిల్లా తిరుమలగిరిలో జరిగే ఒక శుభకార్యానికి వెళ్తున్నారు. మార్గమధ్యలో కాటేపల్లి – ముత్తిరెడ్డి గూడెం మధ్య రోడ్డు పక్కన కారును ఆపారు. అదే సమయంలో రాయగిరి వైపు నుండి మోత్కూరు వైపు ప్రయాణికులతో వెళ్తున్న ఆత్మకూరు మండలానికి చెందిన టాటా ఏసీ వాహనం ఆగివున్న కారును సమీపించింది. సరిగ్గా అదే సమయానికి ఎదురుగా (కుడివైపు నుండి) వేగంగా ఒక బస్సు రావడంతో.. బస్సును ఢీకొట్టకుండా తప్పించే క్రమంలో టాటా ఏసీ డ్రైవర్ వాహనాన్ని ఎడమవైపునకు తిప్పాడు. దీంతో అదుపుతప్పిన టాటా ఏసీ రోడ్డు పక్కన ఆగివున్న కారును వెనుక నుంచి బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో టాటా ఏసీ వాహనంలో ప్రయాణిస్తున్న నలుగురు వ్యక్తులకు స్వల్ప గాయాలయ్యాయి. టాటా ఏసీ అద్దాలు ముందు భాగంలో పూర్తిగా ధ్వంసమయ్యాయి. కార్ కూడా వెనుక భాగంలో డ్యామేజ్ అయింది. గమనించిన స్థానికులు వెంటనే గాయపడిన వారిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. కారులో ఉన్న నలుగురు ప్రయాణికులకు ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ప్రాథమిక వివరాలు సేకరించి, దర్యాప్తు చేపట్టారు.



## స్కై రూట్ విక్రమ్-1 రాకెట్ శాస్త్రవేత్త గంధం లక్ష్మీనాథ్‌తో విద్యార్థుల ముఖాముఖి

**చింతలపాలెం(జనంసాక్షి)**

చింతలపాలెం మండల కేంద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రముఖ రాకెట్ శాస్త్రవేత్త గంధం లక్ష్మీనాథ్ తో విద్యార్థుల ముఖాముఖి కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన తన విద్యా భ్యాసం,అంతరిక్ష పరిశోధన రంగంలో సాధించిన అనుభవాలు,విజయాలు, ఎదురైన సవాళ్లను విద్యార్థులతో పంచుకున్నారు.విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానాలు ఇస్తూ, క్రమశిక్షణ,పట్టుదల,నిరంతర శ్రమతో ఏ లక్ష్యానైనా సాధించవచ్చని,గ్రామీణ ప్రాంత విద్యార్థులు కూడా ఉన్నత శిఖరాలను అధిరోహించే సామర్థ్యం కలిగి ఉన్నారని ప్రేరణాత్మక సందేశాన్ని అందించారు.ఈ కార్యక్రమానికి మండ ల విద్యాశాఖ అధికారి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నారపరాజు శ్రీనివాస్ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా శాస్త్రవేత్త గంధం లక్ష్మీనాథ్ ని ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రామకోటిరెడ్డి,డిసిసిబి డైరెక్టర్ వేములూరి రంగాచారి,గ్రామ పెద్దలు నారాయణ రెడ్డి,నందిరెడ్డి ఇంద్రారెడ్డి, అంకయ్య,ఎల్ఐసీ సోంద్ మియా, మక్బూల్ పాషా,శాస్త్రవేత్త గంధం లక్ష్మీనాథ్ తల్లిదండ్రులు గంధం శ్రీను,శ్రీ వాణి,ఉపాధ్యాయులు,విద్యార్థులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో శాస్త్ర విజ్ఞా నంపై ఆసక్తిని పెంపొందించి,ఉన్నత లక్ష్యాల సాధనకు స్ఫూర్తినిచ్చింది.

## గంజాయి కేసులో పరారీలో ఉన్న నిందితుడి అరెస్టు

### హుజూర్‌నగర్ పోలీసుల చాకచక్యం

**హుజూర్‌నగర్, జూలై 30, (జనంసాక్షి) :** గంజాయి అక్రమ రవాణా కేసులో పరారీలో ఉన్న నిందితుడు బీరెల్లి ప్రదీప్ రెడ్డి ఏ సన్నీను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించామని హుజూర్‌నగర్ సీఐ చరమందరాజు తెలిపారు. గురువారం సీఐ చరమందరాజు తెలిపిన వివరాలు ప్రకారం హుజూర్‌నగర్ పట్టణంలోని బీరెల్లి ప్రదీప్ రెడ్డి తండ్రి చంద్రారెడ్డి ఎన్జీవోస్ కాలనీకి చెందినవాడు. తేదీ 09.06.2026న హుజూర్‌నగర్ శివారు పరకాల లక్ష్మీనరసింహస్వామి గుడి ముందు ఆరుగురు వ్యక్తులు గంజాయి క్రయవిక్రయాలు చేస్తుండగా హుజూర్‌నగర్ పోలీసులు పట్టుకున్నారు. వారి వద్ద నుంచి 1.5 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.




**అరెస్టైన వారు:**

1. కొప్పుల శ్రీకాంత్ ఏ పండు, గోవిందపురం, హుజూర్‌నగర్
2. కాసాని సాయి కృష్ణ, ఖానాపురం, ముదిగొండ మండలం, ఖమ్మం జిల్లా
3. దూరు సందీప్, గోపాలపురం, గొల్లగూడ, ఖమ్మం టౌన్
4. దేరంగుల వాసు, సీతారాం నగర్, హుజూర్‌నగర్
5. గంగాధరి అభిరామ్ ఏ అభి, రామస్వామి గట్టు, హుజూర్‌నగర్
6. సాతి అరవింద్ సింగ్, రామస్వామిగట్టు

వీరిని అదే రోజు అరెస్టు చేసి జైలుకు పంపారు. ఇదే కేసులో ఎడవ నిందితుడిగా ఉన్న బీరెల్లి ప్రదీప్ రెడ్డి కేసు నమోదైన విషయం తెలిసి పరారీలో ఉండగా, హుజూర్‌నగర్ సీఐ జి.చరమందరాజు ఆధ్వర్యంలోని బృందం పట్టుకుంది. ఈ నిందితుడిని పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన ఎస్సై హనుమాన్ నాయక్, సిబ్బంది సిహెచ్ నరేష్, బి. వెంకటేష్ లను సీఐ చరమందరాజు అభినందించారు.



## కోదాడ మీదుగా రైలు మార్గాన్ని ఏర్పాటు చేయాలి

**కోదాడ( జనం సాక్షి):** కోదాడ ఎమ్మెస్ కాలేజీలో అఖిలపక్షం ఆధ్వర్యంలో రాయపూడి చిన్ని అధ్యక్షతన శంషాబాద్ టు చెన్నై బుల్లెట్ ట్రైన్ మార్గాన్ని మొదటి అలైన్మెంట్ ప్రకారం ఏర్పాటు చేయాలని కోరుతూ రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగింది. అనంతరం సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఎం డేవిడ్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ శంషాబాద్ నుండి చెన్నై బుల్లెట్ ట్రైన్ మార్గాన్ని చిట్యాల, నార్కట్ పల్లి, నకిరేకల్, సూర్యాపేట, కోదాడ, జగ్గయ్యపేట, నందిగామ, అమరావతి, తిరుపతి, నెల్లూరు మీదుగా చెన్నై చేరుకునే విధంగా మొదట అలైన్మెంట్ చేయడం జరిగిందని, దాన్ని మార్చి రెండవ అలైన్మెంట్ మల్, మల్లేపల్లి,హాలియా, దాచేపల్లి,అమరావతి మీదుగా దాన్ని మార్పు చేయడం సరైనది కాదని తెలియజేశారు. సూర్యాపేట జిల్లా వాసులు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న రైలు మార్గం ఇచ్చినట్లే ఇచ్చి దాన్ని మార్చడం సరైన విధానం కాదని అన్నారు. హైదరాబాద్ టు విజయవాడ నేషనల్ హైవే 65 మార్గం చాలా రద్దీతో కూడుకున్నదని, స్వతంత్రం వచ్చి ఇంతకాలం గడుస్తున్న నేటికీ కోదాడ సూర్యపేట వాసులకు రైలు మార్గం అందని ద్రాక్ష గానే మిగిలిపోయిందని. ఎన్ని ప్రభుత్వాలు మారిన ప్రయోజనం లేకుండా పోయిందని అన్నారు.ఇతర పార్టీల, ప్రజాసంఘాల నాయకులు పలువురు మాట్లాడుతూ సూర్యపేట కోదాడ ప్రాంతంలోని అన్ని పార్టీలు, ప్రజా సంఘాలు, విద్యార్థులు, మేధావులు అందరూ సంఘటితమై ఈ ప్రాంతానికి అవసరమైన రైలు మార్గాన్ని సాధించేందుకు కలిసి ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని, అందుకోసం కమిటీని ఏర్పాటు చేసుకొని కార్యాచరణతో ముందుకు పోదామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నాయకులు మేకల శ్రీనివాస్, బిఆర్ యస్ నాయకులునయిమ్,సీపీఎం నాయకులు వెంకటనారాయణ, సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు వి నరసింహరావు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి దొడ్డ వెంకటయ్య, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రతి వార్డును అభివృద్ధి చేస్తాం

సూర్యాపేట(జనంసాక్షి) : ప్రతి వార్డులో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పిస్తూ వార్డుల సమగ్రాభివృద్ధికి కృషి చేస్తున్నామని తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మి అన్నారు.గురువారం జిల్లా కేంద్రంలోని 26వ వార్డులో మున్సిపాలిటీ నిధులు రూ.5 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ డ్రైన్ నిర్మాణ పనులకు వారు శంకుస్థాపన చేసి మాట్లాడారు.ప్రజల సమస్యల పరిష్కారమే తమ ప్రధాన లక్ష్యమని అన్నారు.వర్షాకాలంలో మురుగు నీటి సమస్యలు తలెత్తకుండా శాశ్వత పరిష్కారంగా సీసీ డ్రైన్ నిర్మాణాన్ని చేపట్టామని తెలిపారు.పట్టణంలోని ప్రతి వార్డులో ప్రజల అవసరాలను గుర్తించి దశలవారీగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు.ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు మున్సిపాలిటీ కట్టుబడి ఉందని పేర్కొన్నారు. రోడ్లు, డ్రైన్లు, తాగునీరు, పారిశుద్ధ్యం వంటి అంశాలకు ప్రాధాన్యం ఇస్తూ అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తామని చెప్పారు.ప్రజల సహకారంతో సూర్యాపేటను మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు వెలుగు వెంకన్న, కౌన్సిలర్ పోలగాని మాధవి కృష్ణ, కాంగ్రెస్, డిఈ ప్రణయ్ రెడ్డి, నాయకులు పిల్లల రమేష్ నాయుడు, వల్దాస్ దేవేందర్, తండు శ్రీనివాస్, దండ అరవింద్ రెడ్డి, యాట ఉపేందర్, కోడి కృష్ణ, వరుణ్, శ్రీను, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రధాన రహదారిపై గుంతలు పూడ్చిన పట్టణ యువత, పోలీసు సిబ్బంది

**భద్రాచలం జూలై 30 (జనంసాక్షి)**

భద్రాచలంలో ఇసుక లారీల రాకపోకల కారణంగా ప్రధాన రహదారిపై ఏర్పడిన గుంతలను ట్రాఫిక్ ఎస్సై తిరుపతి ఆధ్వర్యంలో యూత్ సభ్యులు పూడ్చి వేసారు. రోడ్డపై ఏర్పడిన గుంతల కారణంగా వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో డిపో యూత్ సభ్యులు స్వచ్ఛందంగా ముందుకు పచ్చి గుంతలను పూచ్చే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భద్రాచలం ట్రాఫిక్ ఎస్సై తిరుపతి మాట్లాడుతూ రహదారి భద్రత ప్రతి ఒక్కరి బాధ్యతని, యువత సామాజక బాధ్యతతో ముందుకు పచ్చి ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయ మన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కుంజా సంతోష్, నాగ, భాసీం, అంబు తదితరులు పాల్గొన్నారు.

